

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV


STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 240 | ఎడిటర్ : బరిగెల శివ | గురువారం, 30, జులై 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్







డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

# ఉద్యమ గుండెను.. వేధించిందెవరు?




## ఉద్యమ గుండె ఆగిందా.!

రాజకీయ కక్షతో పెద్దిపై తీవ్రమైన ఒత్తిడి పెంచారు

తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన పెద్ది

ఉద్యమం, ప్రజాసేవను తన ఊపిరిగా భావించేవారు

కేసుల తాకిడిని తట్టుకోలేనేంత పిరికి గుండె కాదు పెద్దది

రాజకీయాలకు అతీతంగా ప్రజాసేవ చేసిన మాజీ ఎమ్మెల్యే

వరంగల్ ఉద్యమ కేంద్రం కన్నీరు పెడుతుంది

ఉద్యమకారుని ఉసురు పోసుకున్నదెవరు

దిక్కుమాలిన పైస సంపాదన మనుషులను మానవ మృగాలను చేస్తుంది : డాక్టర్ బరిగెల శివ







తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన వ్యక్తమవుతోంది. రాజకీయ కక్ష, కేసులు, వ్యాపార పరమైన ఒత్తిళ్లే ఆయన తీవ్ర మానసిక వేదనకు కారణమయ్యాయని డాక్టర్ బరిగెల శివ ఆరోపించారు. ప్రజాసేవను జీవిత ధ్యేయంగా చేసుకున్న నాయకుడిపై అనేక రకాల వేధింపులు జరిగాయని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం నుంచి సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ వరకు ఆయన సేవలను గుర్తు చేశారు. నిజాయితీతో ప్రజాసేవ చేసిన నాయకుడిగా పెద్ది పేరొందారని కొనియాడారు. ప్రస్తుతం యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఉద్యమకారులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ కూడా ఆసుపత్రికి వెళ్లి వైద్యులతో మాట్లాడిన విషయాన్ని ప్రస్తావించారు. పెద్ది త్వరగా కోలుకోవాలని రాష్ట్ర ప్రజలు ప్రార్థిస్తున్నారని వెల్లడించారు.

- హైదరాబాద్(జై భీమ్ డెస్క్)

2

## యశోద హాస్పిటల్‌లో స్వప్నక్కను పరామర్శించిన డాక్టర్ బరిగెల శివ

ధైర్యం కోల్పోవద్దని విజ్ఞప్తి చేశారు.. పెద్ద కుటుంబం చరిత్ర లాంటిదని గుర్తుకు చేశారు.

పెద్ది ఆశయాలకు పునాదులు వేయాలని కోరారు.

భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మనోధైర్యం కోల్పోవద్దని తెలిపారు : డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్(జై భీమ్ డెస్క్) :

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న నేపథ్యంలో, ఆయన సతీమణి స్వప్నను డాక్టర్ బరిగెల శివ, జై భీమ్ టీవీ ఫౌండర్ చైర్మన్, మర్యాదపూర్వకంగా పరామర్శించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి త్వరగా పూర్తిగా కోలుకుని ప్రజా సేవలోకి తిరిగి రావాలని ఆకాంక్షిస్తూ, స్వప్న సోదరికి ధైర్యం చెప్పారు. అలాగే కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని, సుదర్శన్ రెడ్డి సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని మనస్ఫూర్తిగా ప్రార్థించారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ఇలాంటి పరిస్థితులకు రావడానికి జరిగిన కుట్రలన్నీ త్వరలో వెలుగులోనికి రాబోతున్నాయి అంటూ పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు ప్రతిపక్ష నేతలు ఎల్లవేళలా అండగా ఉండాలని కోరారు.



## సర్ ప్రక్రియలో చురుకుగా పాల్గొనండి

8

కాంగ్రెస్ బిఎల్ఎలకు భట్టి ఆదేశం





8

## బంగాళాఖాతంలో మునిగిపోయిన వారు చేసే వ్యాఖ్యలు

ఎల్‌నినోతో ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను మళ్లిస్తున్నాం

హైడ్రాపై కెటిఆర్ వ్యాఖ్యలకు మంత్రి తుమ్మల కౌంటర్




## నగరంలో వరదల కట్టడి..

భవిష్యత్ కు భరోసా హైడ్రా

గొలుసుకట్టు చెరువుల అభివృద్ధే లక్ష్యంగా అడుగులు.. హైడ్రా పెట్టి 2 ఏళ్లు..

కబ్జాల చెరవీడిన భూమి 3325 ఎకరాలు

రూ. 1.50 లక్షల కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా.

చరిత్ర సృష్టించిన హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ ఐపిఎస్.

3

# ఉద్యమ 'గుండెను' వేధించిందెవరు?

**ఉద్యమ గుండె ఆగిందా.!**
**రాజకీయ కక్షతో పెద్దిపై తీవ్రమైన ఒత్తిడి పెంచారు**
**తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన పెద్ది**
**ఉద్యమం, ప్రజాసేవను తన ఊపిరిగా భావించేవారు**
**కేసుల తాకిడిని తట్టుకోలేనేంత పిరికి గుండె కాదు పెద్దది**
**రాజకీయాలకు అతీతంగా ప్రజాసేవ చేసిన మాజీ ఎమ్మెల్యే**
**వరంగల్ ఉద్యమ కేంద్రం కన్నీరు పెడుతుంది**
**ఉద్యమకారుని ఉసురు పోసుకున్నదెవరు**
**దిక్కుమాలిన పైస సంపాదన మనుషులను మానవ మృగాలను చేస్తుంది**
**డాక్టర్ బరిగెల శివ**

**హైదరాబాద్(జై భీమ్ డెస్క్)**

తెలంగాణ ఉద్యమాన్ని ఊపిరిగా భావించిన ప్రధాన ఉద్యమకారులలో నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రధములని డాక్టర్ బరిగెల శివ అభివర్ణించారు.ఉమ్మడి వరంగల్ రాజకీయాలకు ప్రధాన కేంద్ర బిందువు లాంటి నర్సంపేట ప్రాంతంలో రాజకీయ చరిష్మా కలిగిన ఓంకార్ లాంటి రాజకీయ నేతను ఎదుర్కొని నిలబడిన పెద్ది సుదర్శన్ రెడ్డి సాధారణ కేసులకు భయపడే సామాన్యులు కారని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నామన్నారు.22 సంవత్సరాల వయసులోనే ప్రభుత్వ అధికార గన్ లైసెన్స్ వాడినట్లు చరిత్రలు చెబుతున్నాయన్నారు.తెలంగాణ రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు అత్యంత నమ్మిన బంటుగా వెలుగొందిన పెద్ది ఒక్కసారిగా నిశ్శబ్ద వంతులయ్యారని ఉమ్మడి వరంగల్ జిల్లా ఉద్యమకారులు బాధ వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.ఎంతటి కష్టాన్నైనా తనపై వేసుకొని పక్కవాళ్ళను సంతోషపరిచే స్వభావం కలిగిన మాజీ ఎమ్మెల్యే ఉమ్మడి వరంగల్ జిల్లా ఉద్యమంలో ప్రత్యేక కేంద్ర బిందువుగా నిలిచి తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రధాన పాత్ర పోషించారని తెలిపారు.ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోనికి వచ్చాక పెద్ది సుదర్శన్ రెడ్డిని తెలంగాణ సివిల్ సప్లై కార్పోరేషన్ చైర్ పర్సన్ గా నియమించాక సివిల్ సప్లై కార్పొరేషన్ లో జరుగుతున్న భయంకరమైన అక్రమాలను వెలికి తీసి సివిల్ సప్లై శాఖకు వెన్నుదండగ నిలిచారని అలాంటి ధైర్య సాహసాలు ప్రదర్శించిన ఉద్యమ నేత ఎందుకు ఇంతలా దిగులు పడాల్సి వచ్చిందనేది కాలక్రమేనా వెలుగులోనికి రాబోతుందంటూ స్పష్టం చేశారు.రాజకీయ వేధింపులతో ఉక్కిరిబిక్కిరి చేసి తను వేసిన పాత కేసుల నుండి తప్పించాలని చూడడం



రాజకీయపు కుట్రలో భాగమన్నారు.

**పెద్ది "గుండెకు" "గాయం" చేసిందెవరు..**

వేల సంఖ్యలో కార్యకర్తలు లక్షల సంఖ్యలో అభిమానులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమకారునిగా పేరుగాంచిన పెద్ది సుదర్శన్ రెడ్డి చాలా ధైర్యవంతులని పేరు సంపాదించుకొనగా అధికారం పోయాక దినదిన గండంలో రాజకీయ వేధింపులే కాకుండా వ్యాపార వేధింపులు కేసుల వేధింపుల తోపాటు ప్రభుత్వ ఫీజు రియంబర్స్మెంట్ లలో జరుగుతున్న అవినీతిలను ప్రశ్నిస్తున్న సందర్భంగా తనపై పూర్తిస్థాయి మానసిక దాడులను చేయించారని పేర్కొన్నారు.వడ్డినాగులపల్లి ప్రాంతంలో జరుగుతున్న భూ వివాదాలు పెద్ది సుదర్శన్ రెడ్డిని చుట్టుముట్టాయని హైదరాబాద్ కేంద్రాన్ని ఆసరగా చేసుకొని ప్రైవేట్ భూ వ్యాపారస్తులు పెద్ది సుదర్శన్ రెడ్డిని టార్గెట్ చేయడమే కాకుండా,వాసవి కన్స్ట్రక్షన్స్,వాసవి బిల్డర్స్,విజయ్ కుమార్ అనే వ్యక్తితో పిటిషన్ ఇప్పించి సైబరాబాద్ (ఈవోడబ్ల్యూ) ఎకనామికల్ వింగ్ లో నర్సంపేట ప్రాంతానికి చెందిన పెద్ది సుదర్శన్ రెడ్డి అనుచరులపై, కొంతమంది వ్యాపారస్తులపై కేసులు పెట్టించారని దీన్నంతటిని ఫయిమ్ కురేషి అనే వ్యక్తి రాజకీయ పలుకుబడి ఉపయోగించి పెద్దిపై పెద్ది అనుచరులపై తీవ్రమైన వేధింపులకు పాల్పడ్డారని బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ ఆరోపించారని వాటన్నిటిని పూర్తిగా సమర్థిస్తున్నామన్నారు. ఒకవైపు రాజకీయ కక్ష సాధింపులు మరోవైపు భూ వ్యాపార కుల వేదింపులు ఇంకోవైపు రాజకీయ పార్టీ మారాలంటూ ప్రభుత్వ ప్రధాన నేతల నుండి పలువిధాల ఒత్తిళ్లు మాజీ శాసనసభ్యుడు పెద్ది సుదర్శన్ రెడ్డిని తీవ్రంగా కృంగదీశాయన్నారు.తన గన్మెన్లను తొలగించడం రాష్ట్ర ప్రభుత్వం చేసిన తప్పిదంగా భావించాల్సి ఉంటుందన్నారు. పెద్ద సుదర్శన్ రెడ్డి ఉద్యమ జీవితాన్ని రాజకీయ జీవితాన్ని ప్రజాసేవ జీవితాన్ని ప్రస్తావించాల్సి వచ్చినప్పుడు ఉద్యమ సమయంలో గానీ రాజకీయ అధికార పదవైన శాసనసభ్యుని అధికార హోదాలో గాని,తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ పదవిలో గాని ప్రజాసేవలో గాని ఏలాంటి అవినీతి ఆస్తులు గాని అక్రమ ఆస్తులు గాని సంపాదించుకోలేదని అలాంటి స్వభావమే పెద్ది సుదర్శన్ రెడ్డి జీవితాన్ని నిజాయితీపరులు జాబితాలో చేర్చిందన్నారు.ఒక ఐదు సంవత్సరాల కాలం పాటు అధికార పదవి గాని రాజకీయ పదవి గాని లభించినట్లయితే 10 తరాలపాటు సరిపడా అక్రమార్కులు సంపాదించుకుంటున్న నేటి దినాల్లో తన జీవితం మొత్తం ఏ కోణంలో చూసిన నిజాయితీ వైపు నిలబడగలిగిన రాజకీయ నాయకుని అతి దగ్గరగా ఉన్నందుకు గర్వంగా ఉందన్నారు.5 సంవత్సరాల కాలం పాటు ఎమ్మెల్యేగా ఉంటూ,తెలంగాణ రాష్ట్ర మొదటి ప్రభుత్వంలో సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ గా కొనసాగి ఒక పోలీస్ పోస్టింగ్ కు డబ్బులు తీసుకున్న చరిత్ర లేదని స్వయంగా పోస్టింగులు పొందిన పోలీసు అధికారులతో పాటు పోలీసు వర్గాలే అభినందిస్తున్నారు. భూకబ్జాలు అంటేనే పడిచస్తున్న భూముల కబ్జాదారులు రాజకీయాలను అడ్డం పెట్టుకొని యదేచ్చగా భూకబ్జాలు చేసి వేలకోట్ల ఆస్తులు సంపాదిస్తున్నారి వాటన్నిటికీ పూర్తి భిన్నంగా ప్రజాసేవకు ప్రాణదాతగా నిలిచారే తప్ప భూములు కబ్జాలు చేసిన చరిత్రగాని అక్రమంగా ఆస్తులు సంపాదించుకున్న చరిత్రగాని ప్రజలను వేధించి ఇబ్బందులకు గురిచేసిన చరిత్రగాని మాజీ శాసనసభ్యులైనా పెద్ది సుదర్శన్ రెడ్డి జీవిత చరిత్రలో చూసి ఉండలేదన్నారు.ప్రతిపక్ష నేతలు కూడా గర్వపడేలా జీవించిన ఉద్యమ నేతకు అన్నపాటుగా కష్ట



కాలాలు ఎందుకు ఏర్పడ్డాయో తెలియదు గానీ అన్ని రకాల ఒత్తిడి అన్ని రకాల దాడులు అన్ని రకాల నిర్బంధాలు అన్ని రకాల కుట్రలు అన్ని రకాల వేధింపులు పెద్ది సుదర్శన్ రెడ్డి వ్యక్తిగత జీవితంపై దాడులు చేశాయని ఆ విధంగా ప్రత్యక్షంగాను పరోక్షంగాను పెద్దిని కట్టడి చేయించిన వ్యక్తులు శక్తులు కాలగర్భంలో కలిసిపోక తప్పదు అంటూ హెచ్చరించారు.దిక్కుమాలిన భూ వ్యాపారాలు ఏమోగానీ నిండు ప్రాణాన్ని బలికొన్నారని పెద్ది సుదర్శన్ రెడ్డి లాంటి నేతను కోల్పోతుండడం గుండె తరుక్కుపోతుందన్నారు.

**మృత్యువుతో పోరాడుతున్నాడు..**

తెలంగాణ ఉద్యమకారుడు బీఆర్ఎస్ పార్టీకి అత్యంత సన్నిహితుడు మాజీ మాజీ సీఎం కెసిఆర్ కు ప్రియమైన శిష్యుడు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితి విషమంగా మారిపోతుందని తెలుస్తున్న పరిస్థితుల్లో రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులు ఎప్పుడు ఎలాంటి వార్త వినాల్సి వస్తుందోనంటు తీవ్రమైన ఆందోళన చెందుతున్నారన్నారు.మొదటి రోజే మరణించారని ప్రచారం జరగక వైద్య నిపుణుల వైద్య సహాయంతో బ్రతికే ఉన్నారని దానికి తోడు ప్రపంచ స్థాయి ప్రత్యేక వైద్య నిపుణులతో వైద్య సేవలు అందించబడుతున్నప్పటికీ తన శరీరా అవయవాలు అనుకున్న విధంగా పనిచేయడం లేదంటూ యశోద ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు ఉద్యమకారులు విలపిస్తున్న బాధలు తెలియజేస్తున్నాయన్నారు. మాజీ సీఎం కేసీఆర్ సైతం హాస్పిటల్ ను సందర్శించి వైద్యులకు చేతులు జోడించి దండం పెడుతూ కన్నీరు పెట్టుకొని నా పెద్దిని బతికించండి అంటూ ఆవేదన చెందారంటే పెద్ది సుదర్శన్ రెడ్డి జీవిత చరిత్ర ఎంతటి తెరిచిన పుస్తకం లాంటిదో రాష్ట్ర ప్రజలు గుర్తించాలన్నారు.తన ఆరోగ్యం కుదుటపడాలని త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్న కోట్ల జనాభాలో మనందరం ఉన్నామని తెలుపుతూ మృత్యువుతో పోరాడుతున్న పెద్ది సామాన్య స్థితిలోనికి వస్తే అదొక విశ్వ అద్భుతమని అన్నారు.లేదంటే ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రం నేటి తరపు రాజకీయాల్లో నిజాయితీపరుడైన ఉద్యమకారుడు నిజాయితీపరుడైన రాజకీయ నాయకుడు నిజాయితీపరుడైన మానవతా వాది నిజాయితీపరుడైన నమ్మకస్తుని కోల్పోవాల్సి వస్తుందని ఒకవేళ అలాంటి సందర్భాలే జరిగితే ఉద్యమకారుల సమూహంలో మేము కూడా కన్నీటి పర్యంతమవ్వక తప్పదన్నారు.

## విశ్వంభరతో తెలుగు సాహిత్యాన్ని విశ్వవ్యాప్తం చేసిన మహాకవి సినారె : డా. చిర్ర రాజు

**కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆధ్వర్యంలో డా. సి. నారాయణరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ**




**కేయూ క్యాంపస్, 29 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆధ్వర్యంలో జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, మహాకవి డాక్టర్ సి. నారాయణరెడ్డి జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. తెలుగు శాఖ అధ్యక్షులు డా. మామిడి లింగయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొని సినారె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయ పాలక మండలి సభ్యులు, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డా. చిర్ర రాజు మాట్లాడుతూ, "డాక్టర్ సి. నారాయణరెడ్డి 'విశ్వంభర' వంటి మహాకావ్యం ద్వారా తెలుగు సాహిత్యాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప అక్షరయోధుడు. ఆయన కవిత్వం మానవీయ విలువలకు ప్రతిబింబం. తెలుగు భాషకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడంలో సినారె విశేష కృషి చేశారు. ఆయన రచనలు నేటి యువతకు స్ఫూర్తిదాయకం. భావితరాలు ఆయన సాహిత్యాన్ని అధ్యయనం చేసి సమాజానికి చేరవేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది" అని అన్నారు. వక్తలు డా. సి. నారాయణరెడ్డి తెలుగు సాహిత్యానికి చేసిన విశిష్ట సేవలను, ఆయన కవిత్వంలోని మానవీయ విలువలను, భాషా వైభవాన్ని, ఆధునిక తెలుగు సాహిత్య వికాసంలో ఆయన పోషించిన పాత్రను వివరించారు. భావి తరాలు సినారె సాహిత్యాన్ని అధ్యయనం చేసి ఆయన సృజనాత్మకతను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా. కర్రె సదాశివ్, డా. అన్నపూర్ణ, రాజనీతి శాస్త్ర శాఖ అధ్యక్షులు డా. గడ్డం కృష్ణయ్య, డా. సంకినేని వెంకటయ్య, డా. సత్యనారాయణ, డా. బానోత్ స్వామి తదితర అధ్యాపకులు పాల్గొన్నారు. అలాగే తెలుగు విభాగానికి చెందిన పరిశోధకులు, పీజీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నాయిని రాజేందర్ రెడ్డిపై బీఆర్ఎస్ ఆరోపణలు నిరాధారం

**కాంగ్రెస్ మైనారిటీ నాయకులు**
**మైనారిటీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది**
**డీసీసీ భవన్‌లో మీడియా సమావేశం**

**హనుమకొండ, 29 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**





బీఆర్ఎస్ మైనారిటీ నాయకులు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిపై చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం హనుమకొండ డీసీసీ భవన్‌లో కాంగ్రెస్ మైనారిటీ విభాగం ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ ఇస్మాయిల్ మాట్లాడుతూ, గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం చెప్పుకోదగ్గ చర్యలు చేపట్టలేదని విమర్శించారు. అధికారంలో ఉన్న సమయంలో మైనారిటీల సమస్యలను పట్టించుకోని నాయకులు ఇప్పుడు రాజకీయ ప్రయోజనాల కోసం వారి పేరును వినియోగిస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుత ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముస్లింల ఖబ్రస్తాన్ కోసం మూడు ఎకరాల భూమిని, క్రైస్తవుల శ్మశానవాటిక కోసం మరో మూడు ఎకరాల భూమిని కేటాయించారని తెలిపారు. అంతేకాకుండా రహదారి, ప్రహరీ గోడ, గేటు వంటి మౌలిక సదుపాయాలతో ఆ ప్రాంతాన్ని పూర్తిగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని బీఆర్ఎస్ ప్రభుత్వం హామీ ఇచ్చినా అమలు చేయడంలో విఫలమైందని ఇస్మాయిల్ విమర్శించారు. మైనారిటీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఉద్యమకారిణి రహీమున్నిస బేగం మాట్లాడుతూ, గత టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముస్లింల అవసరాలను నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. షాదీఖానా కోసం భూమి కోరినప్పటికీ సరైన స్పందన లభించలేదని, గతంలో కేటాయించిన స్థలాన్ని కూడా రద్దు చేశారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత షాదీఖానా నిర్మాణానికి భూమి కేటాయించే ప్రక్రియను ప్రారంభించిందని తెలిపారు. మైనారిటీ నాయకులు మాట్లాడుతూ, సర్వే నంబర్ 579లో 25 గుంటల స్థలాన్ని షాదీఖానా కోసం కేటాయించిన సమయంలో, ఆ స్థలం అనుకూలంగా లేదని అప్పటి మైనారిటీ సంక్షేమ అధికారి మరో స్థలాన్ని కేటాయించాలని సూచించడంతో జిల్లా కలెక్టర్ ఆ కేటాయింపును రద్దు చేశారని వివరించారు. అనంతరం ఈ విషయం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దృష్టికి రావడంతో వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి రద్దు చేసిన స్థలాన్ని తిరిగి పునరుద్ధరింపజేసి, దానికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు (జీఓ) జారీ చేయించారని తెలిపారు. ఈ మొత్తం ప్రక్రియలో ఎమ్మెల్యే మైనారిటీల ప్రయోజనాల పరిరక్షణకు ప్రత్యేక చొరవ చూపారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ మైనారిటీ నాయకులు చేస్తున్న ఆరోపణలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని, ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తీసుకుంటున్న చర్యలను ప్రజలు గమనిస్తున్నారని నాయకులు తెలిపారు. మైనారిటీల అభివృద్ధి, సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ నసీం జా, డివిజన్ అధ్యక్షులు జాఫర్, నాయకులు గౌస్ పాషా, జుబేదా బేగం, ఆయేషా తదితరులు పాల్గొన్నారు.

# పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై ఆవేదన వ్యక్తం చేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు





**హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)జూలై 30**

అమెరికా పర్యటనను ముగించుకొని హైదరాబాద్‌కు చేరుకున్న వెంటనే విశ్రాంతి తీసుకోకుండా నేరుగా సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రికి వెళ్లిన మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి దయాకర్ రావు అనారోగ్యంతో చికిత్స పొందుతున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని పరామర్శించారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను, కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్న ఎర్రబెల్లి దయాకర్ రావు, ఆయన ఆరోగ్య పరిస్థితిని చూసి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ది సుదర్శన్ రెడ్డి త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని తిరిగి ప్రజా జీవితంలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. అనంతరం పెద్ది కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎర్రబెల్లి దయాకర్ రావు, "అధైర్యపడకు బిడ్డా... బీఆర్ఎస్ పార్టీ మీ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుంది" అంటూ వారికి మనోధైర్యం నింపారు. పెద్ది సుదర్శన్ రెడ్డి త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థించిన మాజీ మంత్రి, ఈ క్లిష్ట సమయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కుటుంబానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నగరంలో వరదల కట్టడి.. భవిష్యత్‌కు భరోసా హైడ్రా














**గొలుసుకట్టు చెరువుల అభివృద్ధే లక్ష్యంగా అడుగులు**
**హైడ్రా పెట్టి 2 ఏళ్లు..**
**కబ్జాల చెరవీడిన భూమి 3325 ఎకరాలు**
**రూ. 1.50 లక్షల కోట్ల**
**విలువైన భూమిని కాపాడిన హైడ్రా.**
**చరిత్ర సృష్టించిన హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ ఐపిఎస్.**

**హైదరాబాద్ జై భీమ్ డెస్క్ జూలై 28:**

వర్షాకాలం వరదలు.. వేసవి కాలం నీటి ఎద్దడి.. కాలుష్యం ఇప్పుడు భారతీయ నగరాలను వేధిస్తున్న ప్రధాన సమస్య. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కూడా ఇందుకు అతీతం కాదు. ఈ అవస్థల నుంచి నగరాన్ని బయటపడేయాలనే ఉద్దేశంతోనే హైడ్రా(హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ)ను 19.7.24వ తేదీన గౌరవనీయ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏర్పాటు చేశారు. ఇది ఎంతో విప్లవాత్మకమైన, సాహోసోపేత నిర్ణయంగా పలు రంగాలకు చెందిన నిపుణులు చెబుతున్నారు. ఆ దిశగానే హైడ్రా పని చేస్తోంది. హైడ్రా ఏర్పాటై రెండేళ్ల కాలంలో 3325 ఎకరాల ప్రభుత్వ భూమిని అక్రమణదారుల నుంచి స్వాధీనం చేసుకుంది. దీని విలువ రూ. 1.50 లక్షల కోట్లు. సంస్థానాల విలీనం తర్వాత మరెప్పుడూ జరగని పని ఇది. ఈ ఆక్రమణదారులు సామాన్యులు కాదు.. రాజకీయంగా, ఆర్థికంగా శక్తి సంపన్నులు. అయినా హైడ్రా వెరవలేదు. వెనకడుగు వేయలేదు. రాష్ట్ర ప్రభుత్వం కట్టబెట్టిన అధికారాలు.. స్వేచ్ఛగా పని చేసే అవకాశం కల్పించడంతో ఇదంతా సాధ్యమైంది.

**జలవనరుల పరిరక్షణతో సుస్థిర అభివృద్ధి..**

"చెరువులు కేవలం జలాశయాలు కావు.. అవి నగరాల భద్రతకు, పర్యావరణ సమతుల్యతకు, భావితరాల భవిష్యత్తుకు జీవనాధారాలు." సకల జీవకోటికి ప్రాణాధారమైనవి జలవనరులు. వేగవంతమైన పట్టణీకరణ, పెరుగుతున్న జనాభా, ప్రణాళిక లేని నిర్మాణాలు, భూకబ్జాలు, చెరువుల ఆక్రమణల కారణంగా నగరాల్లో జలవనరులు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. ఒకప్పుడు హైదరాబాద్ నగరానికి గొలుసుకట్టు చెరువులు ప్రకృతి వరంగా నిలిచాయి. వర్షపు నీటిని ఒక చెరువు నుంచి మరో చెరువుకు మళ్లిస్తూ నగరానికి సహజ వరద నియంత్రణ వ్యవస్థగా అవి పనిచేశాయి. కానీ కాలక్రమేణా చెరువుల ఆక్రమణలు, కుంటలు, వాగులు, నాలాల కుదింపు కారణంగా అనేక జలవనరులు కనుమరుగయ్యాయి. ఓఆర్ ఆర్ పరిధిలో 1250 చెరువులుండేవి. సగానికి పైగా మాయం చేశారు. వాటి స్థానంలో కాంక్రీట్ నిర్మాణాలు వెలిశాయి. ఫలితంగా నగరం 'కాంక్రీట్ జంగిల్'గా మారిపోయింది. చెరువులు, కుంటలు, వాగులు మాయం కావడంతో వర్షాకాలంలో నగరంలో వరదలు తరచూ సంభవిస్తున్నాయి. గంట కాలం వర్షానికే రహదారులు జలమయం అవుతున్నాయి. నివాస ప్రాంతాలు నీటమునిగిపోతున్నాయి. ప్రజల ఆస్తి, ప్రాణ నష్టాలు సంభవిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పర్యావరణహిత నగర నిర్మాణమే లక్ష్యంగా హైడ్రా చేపడుతున్న చర్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. చెరువులు, కుంటలు, నాలాలు, వాగులను ఆక్రమణల నుంచి కాపాడుతూ వాటి పునరుద్ధరణకు హైడ్రా చర్యలు చేపడుతోంది. గొలుసుకట్టు చెరువుల వ్యవస్థను పునరుద్ధరించడం ద్వారా వర్షపు నీటి సహజ ప్రవాహాన్ని పునఃస్థాపించి వరదల నియంత్రణకు కృషి చేస్తోంది.

**ప్రజల జీవన ప్రమాణాలనూ పెంచే దిశగా..**

చెరువుల అభివృద్ధిని కేవలం నీటి నిల్వకే పరిమితం చేయకుండా ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలతో అనుసంధానం చేయడాన్ని హైడ్రా చేపట్టింది. చెరువుల చెంత పిల్లలకు క్రీడా మైదానాలు, అన్ని వయసుల వారికీ ఓపెన్ జిమ్ములు, పార్కులు, పచ్చిక బయళ్లు, వాకింగ్ ట్రాక్లు అభివృద్ధి చేయడం ద్వారా వాటిని ప్రజలకు ఉపయోగపడే జీవన ప్రదేశాలుగా తీర్చిదిద్దుతోంది. అదే సమయంలో చెరువుల పరిసరాల్లోపచ్చదనం గణనీయంగా పెంచడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తోంది. నగరాల్లో చెరువుల పరిరక్షణ అనేది కేవలం నీటి నిర్వహణ అంశం మాత్రమే కాదు; అది భవిష్యత్ తరాల జీవన భద్రతకు సంబంధించిన అంశం. చెరువులు అభివృద్ధి చెందితే వర్షాకాలంలో వరదల నియంత్రణ సాధ్యమవుతుంది. భూగర్భ జలాలు పునరుద్ధరించబడతాయి. వేసవిలో నీటి కొరత తగ్గుతుంది. పచ్చదనం పెరుగుతుంది. వాయు కాలుష్యం తగ్గుతుంది. జలవనరులతో జీవ వైవిధ్యం నగరం సొంతం అవుద్ది. చెరువులను పరిరక్షించడం అంటే భవిష్యత్తును పరిరక్షించడమే. ప్రకృతిని కాపాడితేనే నగరం సురక్షితంగా, సుందరంగా, సుస్థిరంగా ఎదుగుతుంది.

**వరదలు లేని నగరం ప్రభుత్వ స్వప్నం..**

వందేళ్ళ క్రితం వరద నివారణకు నాటి నిజాం పాలకులు ఇంజినీరింగ్ దిగ్గజం మోక్షగుండం విశ్వేశ్వరయ్యను తీసుకువచ్చి.. ఉస్మాన్సాగర్, హిమాయత్సాగర్లను నిర్మించి నగరానికి వరద ముప్పు తప్పించారు. తర్వాత అంతటి స్థాయిలో ఈ అంశంపై ఎవరూ దృష్టి పెట్టలేదు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్‌రెడ్డి గారి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదిశగా ఆలోచించి గొలుసుకట్టు చెరువులను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ఆ లక్ష్యానికి అనుగుణంగా హైడ్రా పని చేస్తోంది. నగరంలో చెరువుల పునరుద్ధరణనుపెద్దయెత్తున చేపట్టింది. ఇలా ఇప్పటికే 6 చెరువులను పునరుద్ధరించాం. రెండో విడతగా మరో 14 చెరువుల పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయి. వీటికి తోడు నగరం నలువైపులా మినీ ట్యాంక్బండ్లుండాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా 4 పెద్ద చెరువులను హైడ్రా చేపడుతోంది. వరద నీరు నేరుగా ఈ చెరువులకు చేరేలా హైడ్రా ఇన్లెట్లు అభివృద్ధి చేస్తోంది. చెరువు నిండిన తర్వాత ఆ నీరు కాలువలద్వారా దిగువున ఉన్న చెరువులకు చేరేలా ఔట్లెట్లను అభివృద్ధి చేస్తోంది. కబ్జాల కోరల నుంచి విడిపించిన తర్వాత అంబర్పేటలోని బతుకమ్మకుంటను అభివృద్ధి చేసి వరదలను నియంత్రించాం. 5 సెంటీమీటర్ల వర్షం పడితే బతుకమ్మకుంట పరిసరాలను వరదలు ముంచెత్తేవి. సామాన్యుల జనజీవనం అస్తవ్యస్తమయ్యేది. ఇప్పుడు అక్కడ ఆహ్లాదకరమైన చెరువును తీర్చిదిద్దాం. అలాగే కూకట్పల్లి నల్లచెరువు పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందింది. పాతబస్తీకి మణిహారంగా బమ్రుకున్ - ఉద్ - దౌలా చెరువును హైడ్రా తీర్చిదిద్దింది. ఐటీ కారిడార్లోని శిల్పారామం పరిసరాలను వరద ముంచెత్తేది. తమ్మిడికుంట అభివృద్ధితో ఆ పరిసరాల్లో రెండేళ్లుగా వరద నీరు నిలవడంలేదు. ఇలా నగరంలో చెరువులన్నీ అభివృద్ధి చెందితే వరదలు నియంత్రణ పెద్ద కష్టం కాదు.

**కబ్జాలను కట్టడి చేసిన హైడ్రా..**

ఖాళీ జాగాలకు నగరంలోలి కొదవలేదు. వందలు వేలాది ఎకరాలు ప్రభుత్వ భూములుండేవి. అర్బన్ ల్యాండ్ సీలింగ్ కింద సమకూరినవి, నిజాం పాలకుల నుంచి వచ్చినవి తోడయ్యాయి. ఇవే తర్వాత కాలంలో కబ్జాదారులకు కల్పతరవుగా మారాయి. అంగబలం, అర్థబలం ఉన్న వారు ఎకరాల కొద్దీ కబ్జా చేశారు. దొంగ పత్రాలతో సొంతం చేసుకున్నారు. చెరువులను ఆక్రమించి లేక్ వ్యూ అని ఎక్కువ ధరకు కొంతమంది అమ్ముకున్నారు. ఇవన్నీ ప్రజల ఆస్తులు.. ప్రజలకే సొంతం కావాలి. హైడ్రా అదే పని చేస్తోంది. ఇప్పటికే ఇళ్లు కట్టుకుని నివాసం ఉన్న వాటి జోలికి వెళ్లకుండా హైడ్రా భారీ ఆపరేషన్లు నిర్వహించి 3325 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. ఇందులో ప్రభుత్వ భూమి 2665 ఎకరాలు కాగా..చెరువుల ఆక్రమణలు తొలగించి 454.11 ఎకరాలు, నాలాల ఆక్రమణలు తొలగించి 25.37, పార్కుల ఆక్రమణలు తొలగించి 90.39 ఎకరాలు, రహదారులు, ఫుట్పాత్లు ఆక్రమణలు తొలగించి 62.11 ఎకరాలు, నాలాలు ఆక్రమణలు తొలగించి 25.37 ఎకరాలు, ప్రజావసరాలకు ఉద్దేశించిన భూముల ఆక్రమణలు తొలగించి 26.38 ఎకరాలను హైడ్రా కబ్జాదారుల నుంచి స్వాధీనం చేసుకుంది. ఈ భూములను అంకెల్లో లెక్కేస్తే 3325 ఎకరాలు... ప్రాణవాయువును అందించే పార్కులుగా, సకల జీవకోటికి ప్రాణాధారమైన జలవనరులుగా, భవిష్యత్ అవసరాలకు అవసరమయ్యే భూమిగా లెక్కలు వేస్తే వాటి విలువ అనంతమనే చెప్పాలి.

**హైడ్రా సాధించిన విజయాలు..**

జూబ్లీహిల్స్ నుంచి వచ్చే వరదతో కృష్ణానగర్ కొట్టుకుపోయేది. అమీర్పేట మెట్రో స్టేషన్ కింద నడుం లోతు నీరు నిలిచి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడేది. అమీర్పేట మెట్రో స్టేషన్ కింద ఉన్న వరద నీటి పైపులైన్లు పూర్తిగా పూడికతో మూసుకుపోవడంతో వరద సమస్య తలెత్తేది. దశాబ్దాలుగా ఇదే అవస్త ఉండేది. పైపులైన్లలో పూడికను తొలగించడం ద్వారా ఇప్పుడక్కడ వరద ముప్పు తప్పింది. కృష్ణానగర్ నుంచి శ్రీనివాస్ నగర్ మీదుగా అమీర్పేట వరకూ నాలాల పూడిక తీయడంతో వరద సాఫీగా సాగుతోంది. బేగంపేట నుంచి సికింద్రాబాద్ వెళ్లే దారిలోని ప్యాట్నీ నాలా ఆక్రమణలు తొలగించి పైన ఉన్న 8 కాలనీలకు వరద ముప్పు తప్పించాం. 40 వేల కుటుంబాలు, 1.60 లక్షల మందికి వరద ఇబ్బందుల నుంచి గట్టెక్కించాం. ప్యాట్నీ నాలా 72 అడుగుల వెడల్పులో ఉండేది దానిని ప్యాట్నీ వద్దకు వచ్చే సరికి 10 అడుగులకు పరిమితం చేయగా.. హైడ్రా మొత్తం ఆక్రమణలను తొలగించి పూర్తి స్థాయిలో విస్తరించింది. దీంతో వరద ముప్పు తప్పింది. బాగ్లింగంపల్లిలోని శ్రీరాం నగర్ పరిస్థితి.. వర్షం వస్తే వణికిపోయేవారు. పక్కనే హుస్సేన్సాగర్ వరద కాలువ ఉంది. ఆ కాలువకు వెళ్లే కాలువను ఆక్రమించి కబ్జాదారుడు మట్టిపోస్తే హైడ్రాకు ఫిర్యాదు అందగానే రంగంలోకి దిగింది. కాలువను పునరుద్ధరించి వరద ముప్పు తప్పించింది. మియాపూర్‌లో గుర్నాథ్ చెరువు, ఖాజాగూడలోని ఖాజాగూడ చెరువు, మల్కం చెరువుల ఇన్‌లెట్లలో భారీగా పూడికను తీసి ఆయా ప్రాంతాలకు వరద ముప్పు తప్పించింది హైడ్రా.

**హైడ్రా కాపాడిన ప్రభుత్వ భూముల వివరాలు ఇలా..**

సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మండలంలోని ఐలాపూర్ గ్రామంలో 816 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడింది. సుప్రింకోర్టు న్యాయవాదినని చెబుతూ.. ప్రభుత్వ భూములు తెగనమ్మిన ముఖీంకు ముకు తాడు వేసి.. 40 ఎకరాల ఆక్రమణలను తొలగించింది. అక్కడ ఒక అంగుళం భూమి కూడా కబ్జా కాకుండా.. మున్ముందు కబ్జాలకు ఆస్కారం లేకుండా ఫెన్సింగ్ వేయడమైంది. మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం గాజుల రామారం విలేజ్లో రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్కు కేటాయించిన భూమి ఆక్రమణలకు గురౌతుంటే.. హైడ్రా రంగంలోకి దిగి 300ల ఎకరాల భూమిని కాపాడింది. ఈ భూముల్లో అంతర్జాతీయ స్థాయి ఇంటర్ స్టేట్ బస్సు టర్మినల్ను 100 ఎకరాల్లో నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయం, పాఠశాలలు, కళాశాలలు నిర్మించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలంలోని కొండాపూర్లో 40 ఎకరాలను కాపాడింది. యూఎల్సీ భూములలో పాగా వేసిన వారిని ఖాళీ చేయించి ఆ భూమిని స్వాధీనం చేసుకుంది. ఇందులోని 10 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ స్కూల్తో పాటు కళాశాలు, వసతి గృహాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తోంది. అనేక లే ఔట్లన్నీ కలిపి.. దివ్యానగర్ లే ఔట్గా మార్చి అక్కడ ప్లాట్లు అమ్మాలంటే.. నల్లమల్లారెడ్డికి అ ప్లాటు యజమాని కప్పం కట్టాలి. ఆ ప్లాట్లలోకి వెళ్లడానికి వీలు లేకుండా చేసిన వారికి గుణపాఠం చెప్పింది హైడ్రా.మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా పీర్జాదిగూడ మున్సిపాలిటీలో 200ల ఎకరాల చుట్టూ ప్రహరీ నిర్మించి పరిసర కాలనీలకు దారులు మూసేసిన వైనంపై హైడ్రా చర్యలు తీసుకుంది. ప్రహరీలను తొలగించి కాలనీలకు దారి చూపింది. సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లోని మేడ్చల్ - మల్కాజిగిరి, హైదరాబాద్ జిల్లాల పరిధిలో 106 ఎకరాల ప్రభుత్వ భూమిని కూడా కబ్జాదారులు వాటాలేసుకుని కాజేయాలని ప్రయత్నించారు. కంటోన్మెంట్ ప్రాంతంలో గల జీఎల్ ఆర్( జనరల్ ల్యాండ్ రిజిస్టర్) నంబరు 243, 255లలో ఉన్న 106 ఎకరాల ప్రభుత్వ భూమిలోకి లోతుకుంట సర్వే నంబర్ 1, 2 తో ఎంటర్ అయి ఏకంగా లే ఔట్ వేసేశారు. అక్కడ పర్యావరణానికి తూట్లు పొడుస్తూ సహజసిద్ధంగా ఉన్న కొండలను పేల్చుతూ వణ్యప్రాణుల మనుగడకు భంగం కలిగించారు. చిట్టి అడివిని తలపించే విధంగా ఉన్న పచ్చని గుట్టల్లో నెమళ్లు ప్రాణ భయంతో నివాస ప్రాంతాల్లోకి పారిపోయే విధంగా అక్కడ కొండలను పేల్చిన ఘటనలపై స్థానికులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ప్రికాస్ట్ ఇటుకలతో ప్రహరీలు నిర్మించి ఆక్రమణల పర్వానికి తెరలేపగా.. వాటిని తొలగించి 106 ఎకరాల చుట్టూ హైడ్రా ఫెన్సింగ్ వేసింది. దీంతో స్థానికులు సంబరాలు చేసుకున్నారు. పెద్దయెత్తున హైడ్రాకు మద్దతుగా ర్యాలీలు తీశారు. టపాసులు పేల్చి హైడ్రా జిందాబాద్ అంటూ ప్రభుత్వానికి అనుకూలంగా నినాదాలు చేశారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం బహదూర్‌గూడ గ్రామంలోని 25, 26 సర్వే నంబర్లలో 650 ఎకరాలను హైడ్రా జులై 18వ తేదీన కాపాడింది. ఇదే జిల్లాలోని శేరిలింగంపల్లి మండలం రాయదుర్గంలోని సర్వే నంబరు 46లో ఉన్న 84 ఎకరాల ప్రబుత్వ భూమికి హైడ్రా ఫెన్సింగ్ వేసింది.

**హైడ్రా పునరుద్ధరించిన చెరువుల వివరాలు...**

**మొదటి విడత హైడ్రా అభివృద్ధి చేసిన చెరువులు 6:**

అంబర్‌పేటలోని బతుకమ్మ కుంట
కూకట్‌పల్లిలోని నల్ల చెరువు
పాతబస్తీలోని బమ్రుకున్ - ఉద్ - దౌలా చెరువు
మాధాపూర్‌లోని తమ్మిడికుంట
మాధాపూర్‌లోని సున్నం చెరువు
ఉప్పల్‌లోని నల్ల చెరువు

**రెండో విడత హైడ్రా చేపట్టిన 14 చెరువులు**

ఖాజాగూడ -- తౌతానికుంట
పుప్పాలగూడ -- భాగీరథమ్మ చెరువు
మదీనగూడ -- ఈర్ల చెరువు
బాచుపల్లి -- ఎర్రకుంట చెరువు
రామంతాపూర్ -- పెద్ద చెరువు
సాహెబ్‌నగర్ -- కాప్రా చెరువు
నల్లగండ్ల -- నల్లగండ్ల చెరువు
గంగారం -- పెద్ద చెరువు
మూసాపేట్ -- కాముని చెరువు
కూకట్‌పల్లి -- రంగధాముని కుంట
ఇబ్రహీంబాగ్ -- ఇబ్రహీం చెరువు
నాచారం -- పెద్ద చెరువు
జూబ్లీహిల్స్ -- కృష్ణకాంత్ ఎన్ పార్క్
నిజాంపేట్ -- తుర్క చెరువు

**నగరం నలుదిక్కుల మినీ ట్యాంక్‌బండ్‌లుగా హైడ్రా తీర్చిదిద్దుతున్న చెరువుల వివరాలు:**

ప్రగతినగర్‌లోని అంబీర్ చెరువు(ప్రగతినగర్ చెరువు)
జీడిమెట్లలోని ఫాక్స్ సాగర్ లేక్
అమీన్‌పూర్‌లోని అమీన్‌పూర్ పెద్ద చెరువు
సరూర్‌నగర్‌లోని సరూర్‌నగర్ పెద్ద చెరువు

**కబ్జాలను తొలగించి 3325 ఎకరాలు ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడిందిలా..**

ప్రభుత్వ భూముల ఆక్రమణలను తొలగించి - 2665
చెరువుల ఆక్రమణలు తొలగించి - 454.11
పార్కుల ఆక్రమణలు తొలగించి - 90.39
ప్రజావసరాలకు ఉద్దేశించిన ఆక్రమణలు తొలగించి - 26.31
నాలా ఆక్రమణలు తొలగించి - 25.37
రహదారులు, ఫుట్‌పాత్‌లు తొలగించి - 62.18

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
Jai Bheem

# పూర్వ విద్యార్థులకు కోర్సు పూర్తి చేసుకునేందుకు చివరి అవకాశం

**యూజీ, పీజీ బ్యాక్‌లాగ్‌లకు ప్రత్యేక వెసులుబాటు కల్పించిన కాకతీయ విశ్వవిద్యాలయం**








**కేయూ క్యాంపస్, 29 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

నిర్ణీత కాలవ్యవధిలో కోర్సును పూర్తి చేయలేక బ్యాక్‌లాగ్‌లు మిగిలిన యూజీ, పీజీ (సీబీసీఎస్/నాన్-సీబీసీఎస్) పూర్వ విద్యార్థులకు 2026--27 విద్యా సంవత్సరంలో చివరి అవకాశాన్ని కల్పిస్తున్నట్లు కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం తెలిపారు. అర్హులైన విద్యార్థులు థియరీ, ప్రాక్టికల్, ప్రాజెక్ట్ వర్క్, సెమినార్ పరీక్షలకు దరఖాస్తు చేసుకుని తమ కోర్సును పూర్తి చేసుకునే అవకాశం ఉందన్నారు. ఇందుకోసం రిజిస్ట్రార్ అనుమతితో పాటు విశ్వవిద్యాలయం నిర్దేశించిన రుసుములు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. యూజీ, పీజీ విద్యార్థులు ప్రస్తుత బ్యాచ్‌లతో కలిసి పరీక్షలు రాయవచ్చని తెలిపారు. అలాగే పీజీ విద్యార్థులు అవసరమైతే ఎస్‌డీఎల్‌సీఈ పరీక్షలతో పాటు ప్రత్యేక అనుమతి పొంది, నిర్ణీత రుసుము చెల్లించి పరీక్షలకు హాజరుకావచ్చని వెల్లడించారు. ఈ అవకాశాన్ని అర్హులైన పూర్వ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం కోరారు. పూర్తి వివరాల కోసం కాకతీయ విశ్వవిద్యాలయం అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

# ఆకస్మికంగా మృతి చెందిన హోంగార్డ్ కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం

**చెక్కును అందజేసిన వరంగల్ సీపీ ఎన్. శ్వేత ఐపీఎస్**



**వరంగల్, 29 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

ఆకస్మికంగా మరణించిన హోంగార్డ్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.5 లక్షల ఆర్థిక సాయం చెక్కును వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ బుధవారం కమిషనరేట్ కార్యాలయంలో అందజేశారు. రాష్ట్ర పోలీస్ శాఖకు సహాయ సహకారాలు అందిస్తూ విధులు నిర్వహిస్తున్న హోంగార్డులు ఆకస్మికంగా లేదా ప్రమాదాల్లో మరణించిన సందర్భాల్లో వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించే పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం కింద దుగ్గొండి పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తూ గత ఏడాది ఆకస్మికంగా మరణించిన పి. శ్రీనివాస్ రెడ్డి భార్యకు సీపీ ఎన్. శ్వేత ఆర్థిక సాయం చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, హోంగార్డులు పోలీస్ శాఖకు అందిస్తున్న సేవలు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. వారి కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు డీసీపీ శ్రీనివాస్, హోంగార్డ్స్ ఆర్ఐ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లాలో భారీ వర్షాలు

**నిజామాబాద్,జూలై29(జై భీమ్ న్యూస్):**

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాత్రి నుంచి ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకల్లోకి వరద పెరుగుతోంది. సిరికొండ మండలంలో కప్పల వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. బ్రిడ్జి వద్ద వరద ప్రవాహానికి అప్రోచ్ రోడ్డు కొట్టుకుపోయింది. భారీ వర్షాలతో నిజాంసాగర్ ప్రాజెక్ట్‌లోకి పెద్ద ఎత్తున వరద నీరు వచ్చి చేరుతోంది. గత 24 గంటల్లో ప్రాజెక్ట్‌లోకి 6585 క్యూసెక్కుల వరద నీరు చేరింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం1405 అడుగులు, 17.802 టీఎంసీలు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 1395.40 అడుగులు, 7.139 టీఎంసీలుగా నమోదు అయ్యింది. గత సంవత్సరం ఇదే రోజు ప్రాజెక్ట్‌లో నీటిమట్టం 1391.25 అడుగులు, 4.597 టీఎంసీలుగా ఉన్న విషయం తెలిసిందే. అటు మహబూబ్‌నగర్ జిల్లాలోని జూరాల ప్రాజెక్ట్‌కు కూడా వరద ప్రవాహం పెరుగుతోంది.

# జనగాం ఫార్మసీలో ఫేర్వెల్ వేడుకలు






**జనగాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్స్ కళాశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే ఫేర్వెల్ పార్టీ ఉత్సాహాలు**

**విద్యార్థుల భవిష్యత్తును ఉద్దేశించి మాట్లాడారు.**

**కేయూ ఫార్మసీ జై భీమ్ న్యూస్:-**

జనగామా ఫార్మసీ కళాశాలలో జరిగిన ఫేర్వెల్ ఉత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య గాదె సమ్మయ్య యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మా సుటికల్ సైన్స్ కాకతీయ యూనివర్సిటీ. కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన ద్వారా ప్రారంభించిన ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి విజయ్ కుమార్, చైర్మన్ లవ కుమార్ రెడ్డి.

**ఆకట్టుకుంటున నృత్య ప్రదర్శనలు,సాంస్కృతిక కార్యక్రమాలు**

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ గారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్యా ఉద్యోగ రంగాలలో విజయాలు సాధించి కళాశాలకు మంచిపేరు తీసుకరావాలని ఆకాంక్షించారు. ముఖ్య అతిథి ఆచార్య గాదె సమ్మయ్య మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో క్రమశిక్షణ,కృషి, ఆత్మవిశ్వాసం తో ముందుకు సాగాలని సూచించారు,మన జీవిత మనుగడకు, ఉన్నత విద్యను పూర్తి చేయడానికి ఎంతో కష్టపడి చదివించిన తల్లిదండ్రుల కి మంచి పేరు తీసుకురావాలని, వారికి సరైన గౌరవం ఇవ్వాలని కోరారు, అదేవిధంగా భవిష్యత్తు లో నిబద్ధత తో కూడిన పరిశోధనలు చేసి శాస్త్రీయ దృక్పథన్నీ పెంపొందించుకోవాలని సూచించారు. ఆరోగ్య పరిరక్షణలో మీ పాత్ర కీలకమైందని ఈ సందర్భంగా విద్యార్థులకు గుర్తు చేశారు. ఫార్మసీ విద్య పూర్తి చేసిన సందర్భంగా మీరు ప్రజలకు డాక్టరు ఫార్మసిస్ట్ పర్యవేక్షణలో మాత్రమే మందులు వాడవలసిన అవసరం ఉందని తెలియజేయవలసిన బాధ్యత మీ పైన ఉందని సూచించారు. ఫార్మసీ విద్యార్థిని విద్యార్థులకు ఫార్మసి రంగంలో ఉజ్జల భవిష్యత్తు ఉందాని ముఖ్యంగా క్లినికల్ రీసెర్చ్ ఆర్గనైజేషన్, సాస్, మెడికల్ కోడింగ్, క్వాలిటీ అష్యూరెన్స్, క్వాలిటీ కంట్రోల్, మ్యానుఫ్యాక్చరింగ్, అనాలసిస్, క్లినికల్ ట్రయల్ విభాగములలో గవర్నమెంట్ ఫార్మసిస్టు అనలిస్టు, డ్రగ్ ఇన్స్పెక్టర్, పాలిటెక్నిక్ లెక్చరర్ గా, ఇవే కాకుండా గ్రూప్ ఏ, గ్రూప్ బి, యుపిఎస్ వంటి విభాగాలలో కష్టపడి చదివితే విజయాలు సాధించవచ్చని తెలిపారు. అనంతరం కాలేజీలో నాలుగు సంవత్సరాల డిగ్రీని పూర్తి చేసి మంచి ప్రతిభ కనబరిచి కాలేజీకి మరియు వారి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తెచ్చినందుకు గాను ఎక్కువమందికి ఉద్యోగ అవకాశాలు లభించినందుకు గాను, ఆచార్య గాదె సమ్మయ్య ద్వారా ప్రశంస పత్రాన్ని వారి తల్లిదండ్రుల సమక్షంలో అందజేయడం జరిగింది.అనంతరం విద్యార్థులు పాటలు, నృత్యాలు, నాటికలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. సీనియర్ విద్యార్థులు కళాశాలలో గడిపిన మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. చివరగా విద్యార్థులకు కళాశాల అధ్యాపక బృందం విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు. ఆనందోత్సాహాల నడుమ జరిగిన ఈ వీడ్కోలు విద్యార్థులందరికీ చిరస్మరణీయంగా నిలిచింది. కార్యక్రమంలో సీనియర్ ఆచార్యులు డాక్టర్ రాము, డాక్టర్ శ్రీకాంత్ ,విజయ ప్రకాష్ డాక్టర్ విజయకుమార్, స్టాలిన్, రేష్మ ,లావణ్య సంధ్యారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.



# వృద్ధాప్యము ఎవరికి శాపంగా మారకూడదు





**హన్మకొండ లోని వృద్ధుల ప్రణామ్ సెంటర్ సందర్శన - డాక్టర్ అనితా రెడ్డి**

**హన్మకొండ జై భీమ్ న్యూస్ :**

సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టు మెంబర్, అనురాగ్ సొసైటీ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి ఈ రోజు హన్మకొండ రెడ్ క్రాస్ ఆవరణలోని సీనియర్ సిటిజన్స్ ప్రణామ్ డే కేర్ సెంటర్ ను సందర్శించి సీనియర్ సిటిజన్స్ బాగోగులు ,అక్కడ ఇస్తున్న వసతులు, సమస్యలు అడిగి తెలుసుకున్నారు, అలాగే సీనియర్ సిటిజన్స్ లైబ్రరీ కోసం డాక్టర్ అనితా రెడ్డి పుస్తకాలు అందించారు, ప్రతి వారిని ఆత్మీయంగా పలకరించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రణామ్ సెంటర్స్, సౌకర్యాలు వినియోగించుకోవాలని, సమస్యలు ఉంటే తెలియ పరచవచ్చని అన్నారు ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ ఆక్ట్ 2007 మరియు రూల్స్ 2011 గురించి మాట్లాడుతూ వయో వృద్దులకు వరం ట్రిబ్యునల్ బెంచ్ అని వయోవృద్దులకు ఏ సమస్యలు లేదా వేధింపులకు గురైనా ట్రిబ్యునల్ బెంచ్ ని సంప్రదించాలని వృద్ధాప్యము ఎవరికి శాపంగా మారకూడదని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు వయో వృద్దులను వేదిస్తే కటిన చర్యలు తీసుకోబడతాయని అన్నారు , బ్రతికి ఉండగా పిల్లలకు పూర్తిగా ఆస్తులన్నీ పంచకూడదని తమ అవసరాలకు ఉంచు కోవాలని తదనంతరం చెందేలా విల్లు రాయాలని అన్నారు వృద్ధులను గౌరవించడం, ప్రేమించడం మన సంస్కారానికి నిదర్శనం అన్నారు, తల్లి దండ్రులను ప్రేమించని వారు, ఇబ్బంది పెట్టే వారు ఎంతటి కోటీశ్వరులైన దరిద్రులతో సమానం అని అన్నారు ఏదిఏమైనా తల్లిదండ్రుల బాధ్యత పిల్లలదేనని మరువ కూడదని అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ అనితా రెడ్డి, వయోవృద్దులు, ప్రణామ్ సిబ్బంది శ్రీకాంత్ పాల్గొన్నారు

**– డాక్టర్ అనితా రెడ్డి, సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టు మెంబర్**

# జెన్ జి మహిళలను అవమానించిన కంగనా రనౌత్ వెంటనే క్షమాపణ చెప్పాలి -ఎర్రబెల్లి స్వర్ణ

**హనుమకొండ, 29 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

జంతర్ మంతర్ వద్ద నిరసన చేపట్టిన జెన్ జి మహిళలపై బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ చేసిన వ్యాఖ్యలు అత్యంత దారుణమైనవి, బాధ్యతారహితమైనవని తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మండిపడ్డారు. మహిళలను అవమానించేలా చేసిన వ్యాఖ్యలను తెలంగాణ మహిళా కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆమె తెలిపారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ, నిరసనలో పాల్గొన్న మహిళలను "చదువుకోని వారు, మంచి గృహిణులు కూడా కాలేరు, గటార్ చాప్" అంటూ కించపరిచేలా వ్యాఖ్యానించడం ఒక ప్రజాప్రతినిధికి ఏమాత్రం తగదన్నారు. మహిళల హక్కుల కోసం పోరాడుతున్న జెన్ జి యువతులపై పోలీసులు అమానుషంగా లాఠీచార్జ్ చేసి దాడులకు పాల్పడగా, ఆ ఘటన అనంతరం వారిని మరింత అవమానించేలా మాట్లాడటం కంగనా రనౌత్ సంస్కారాన్ని తెలియజేస్తోందని విమర్శించారు. జెన్ జి మహిళలతో విభేదించడం ద్వారా కంగనా రనౌత్ తప్పు దారిలో నడుస్తున్నారని ఆమె అన్నారు. మహిళగా ఉండి మహిళలనే కించపరిచే వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని పేర్కొన్నారు. రైతు ఉద్యమం సందర్భంగా మహిళా రైతులపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలో కంగనా రనౌత్‌కు ఎదురైన పరిణామాలను గుర్తు చేస్తూ, ప్రజలను అవమానించే ధోరణిని విడనాడాలని సూచించారు. పార్లమెంట్ సభ్యురాలిగా ప్రజా సమస్యలపై మాట్లాడాల్సిన బాధ్యతను విస్మరించి మహిళలను కించపరచడం ఆమె నిజస్వరూపాన్ని బయటపెడుతోందని ఎర్రబెల్లి స్వర్ణ విమర్శించారు. వెంటనే జెన్ జి మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో నైతిక బాధ్యత వహించి ఎంపీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, మహిళల పట్ల గౌరవప్రదమైన భాషను పాటించాలని ఎర్రబెల్లి స్వర్ణ స్పష్టం చేశారు.



# వరంగల్‌కు కమ్యూనిటీ రేడియో లేకపోవడంపై కేంద్రాన్ని ప్రశ్నించిన ఎంపీ డా. కడియం కావ్య

**లోక్‌సభలో కేంద్రానికి ప్రశ్నలు**
**వరంగల్‌కు సమాచార వేదికలు, కేంద్ర మద్దతు తీసుకురావడమే లక్ష్యమని వెల్లడి**

**న్యూఢిల్లీ, 29 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ జిల్లాకు కేంద్ర ప్రభుత్వ సమాచార, ప్రచార కార్యక్రమాల ద్వారా ఎంత మేర ప్రయోజనం చేకూరుతోంది? కమ్యూనిటీ రేడియో కేంద్రాలకు, ప్రజా అవగాహన కార్యక్రమాలకు ఎలాంటి సహాయం అందుతోంది? కేంద్ర సంక్షేమ పథకాల ప్రచారం కోసం వరంగల్‌లో చేపట్టిన చర్యలు ఏమిటి? అనే అంశాలపై వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖను ప్రశ్నించారు. గత మూడు సంవత్సరాల్లో వరంగల్ జిల్లాలో కమ్యూనిటీ రేడియో స్టేషన్లు, మీడియా అవుట్‌రీచ్ కార్యక్రమాలు, ప్రజా చైతన్య ప్రచారాలకు కేంద్ర ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయం, లబ్ధిదారుల వివరాలు, కేంద్ర పథకాల ప్రచారం కోసం చేపట్టిన కార్యక్రమాలపై వివరాలు కోరారు. ఎంపీ అడిగిన ప్రశ్నకు కేంద్ర సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ లిఖితపూర్వక సమాధానమిస్తూ, ప్రస్తుతం వరంగల్ జిల్లాలో ఒక్క కమ్యూనిటీ రేడియో స్టేషన్ కూడా లేదని వెల్లడించారు. దేశవ్యాప్తంగా కమ్యూనిటీ రేడియో ఉద్యమాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పథకాన్ని అమలు చేస్తున్నప్పటికీ, వరంగల్‌లో అలాంటి కేంద్రం లేకపోవడం విచారకరమని ఎంపీ డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు. అలాగే గత మూడు సంవత్సరాల్లో వరంగల్, పరిసర ప్రాంతాల్లో 17 ఇంటిగ్రేటెడ్ కమ్యూనికేషన్ అండ్ అవుట్‌రీచ్ ప్రోగ్రామ్‌లు నిర్వహించినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. అంతర్జాతీయ యోగా దినోత్సవం, స్వచ్ఛ భారత్ అభియాన్, ఆజాదీ కా అమృత్ మహోత్సవ్, ఓటరు అవగాహన కార్యక్రమాలు, నషా ముక్త్ భారత్, పోషణ్ మాహ్ తదితర అంశాలపై ప్రజా అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు వెల్లడించింది. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, వరంగల్ ప్రజలకు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల సమాచారం మరింత విస్తృతంగా చేరాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో కమ్యూనిటీ రేడియో వంటి ప్రజా సమాచార వేదికలు లేకపోవడం ఆందోళన కలిగించే అంశమని పేర్కొన్నారు. వరంగల్‌కు రావాల్సిన కేంద్ర సంస్థలు, మౌలిక వసతులు, అభివృద్ధి అవకాశాలను సాధించేందుకు పార్లమెంట్‌లో నిరంతరం ప్రశ్నిస్తానని ఆమె స్పష్టం చేశారు. జిల్లాకు సంబంధించిన ప్రతి సమస్యను కేంద్రం దృష్టికి తీసుకెళ్లి, ప్రజా సమస్యల పరిష్కారం, వరంగల్‌కు తగిన ప్రాధాన్యం కల్పించడమే తన లక్ష్యమని ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు.



## రూ.4.85 కోట్లతో గిరిజన వసతి గృహాల నిర్మాణానికి మంత్రి పొంగులేటి శంకుస్థాపన

**విద్యార్థులతో కలిసి భోజనం.. డిజిటల్ బ్లాక్‌బోర్డు ప్రారంభం.. విద్యా సామగ్రి ఆవిష్కరణ**



**ఖమ్మం, 29 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో రూ.4 కోట్ల 85 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న అదనపు వసతి గృహాలు, డైనింగ్ హాల్, షెడ్డు నిర్మాణ పనులకు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార--పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థినులతో కలిసి డిజిటల్ బ్లాక్‌బోర్డును ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి టేబుల్ టెన్నిస్ ఆడి వారిని ఉత్సాహపరిచారు. తదుపరి గిరిజన సంక్షేమ శాఖ రూపొందించిన గణితశాస్త్రానికి సంబంధించిన "ఉద్దీపకము" మరియు పోటీ పరీక్షలకు ఉపయోగపడే "కాంపిటీటివ్ కార్నర్ -- వారధి" పుస్తకాలను ఆవిష్కరించారు. అనంతరం ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులతో కలిసి భుజించి వారి విద్య, వసతి సౌకర్యాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌డీ పరిశోధకులకు తుది అవకాశం ప్రకటించిన కాకతీయ విశ్వవిద్యాలయం

**ఆరు నెలల్లో దరఖాస్తు చేసుకోవాలని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం సూచన**




**కేయూ క్యాంపస్, 29జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో ప్రీ-పీహెచ్‌డీ పరీక్షలో ఉత్తీర్ణులై, నిర్ణీత కాలవ్యవధిలో సెమినార్లు, పరిశోధనా పత్రాల ప్రచురణ, థీసిస్ సమర్పణ పూర్తి చేయని పూర్వపు పీహెచ్‌డీ పరిశోధక విద్యార్థులకు తుది అవకాశాన్ని కల్పిస్తున్నట్లు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం తెలిపారు. యూజీసీ--2022 నిబంధనలు, 2024 సవరణల ప్రకారం 2018--2019 విద్యా సంవత్సరానికి ముందు పీహెచ్‌డీలో ప్రవేశం పొందిన పరిశోధక విద్యార్థులు ఈ నోటీసు విడుదలైన తేదీ నుంచి ఆరు నెలలలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రతి ఆలస్యమైన సంవత్సరానికి నిర్ణయించిన వార్షిక జరిమానా రుసుముతో పాటు ప్రస్తుతం అమల్లో ఉన్న థీసిస్ సమర్పణ రుసుమును కూడా చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. నిర్దేశిత గడువు తర్వాత అందిన దరఖాస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ పరిగణనలోకి తీసుకోబోమని రిజిస్ట్రార్ స్పష్టం చేశారు. విశ్వవిద్యాలయం పరిధిలోని అన్ని కళాశాలల డీన్లు, ప్రిన్సిపాళ్లు, విభాగాధిపతులు, పరిశోధన పర్యవేక్షకులు ఈ సమాచారాన్ని 2018--2019 విద్యా సంవత్సరానికి ముందు ప్రవేశం పొందిన అర్హులైన పరిశోధక విద్యార్థులకు తప్పనిసరిగా చేరవేయాలని కోరారు. మరిన్ని వివరాల కోసం కాకతీయ విశ్వవిద్యాలయం అధికారిక వెబ్‌సైట్ ను సందర్శించాలని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం సూచించారు.

## 15 మంది మైనర్లను జువెనైల్ కోర్టుకు హాజరుపర్చి అబ్జర్వేషన్ హోమ్‌కు.. తల్లిదండ్రులకు కౌన్సెలింగ్

**వరంగల్, 29 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**




మైనర్లు వాహనాలు నడపకుండా నిరోధించేందుకు వరంగల్ ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. బుధవారం వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో వాహనాలు నడుపుతున్న 15 మంది మైనర్ బాలురు, బాలికలను గుర్తించి వారిపై జువెనైల్ చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి జువెనైల్ కోర్టులో చార్జ్‌షీట్లు దాఖలు చేశారు. విచారణ అనంతరం గౌరవ జువెనైల్ మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు ఆ 15 మంది మైనర్లను ఒక రోజు పాటు బాలల అబ్జర్వేషన్ హోమ్‌కు పంపించారు. ఇకపై కూడా మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారిని కోర్టు ముందు హాజరుపరచడంతో పాటు వారి తల్లిదండ్రులకు తప్పనిసరిగా కౌన్సెలింగ్ నిర్వహిస్తామని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. అదే రోజు లైసెన్సు లేకుండా వాహనం నడిపిన ఒక వాహనదారుడిని వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీ అంకేశ్వరపు కమలాకర్ ఎదుట హాజరుపరచగా, ఆయన రూ.300 జరిమానా విధించారు. ఇక డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీల్లో పట్టుబడిన ఎనిమిది మందిని కోర్టులో హాజరుపరచగా, వారికి మొత్తం రూ.6,100 జరిమానా విధించినట్లు వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె. సుజాత తెలిపారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు తమ పిల్లలకు డ్రైవింగ్ లైసెన్సు వచ్చే వరకు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వొద్దని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ రోడ్డు భద్రతకు సహకరించాలని ఇన్‌స్పెక్టర్ కె. సుజాత విజ్ఞప్తి చేశారు.

## భూసేకరణ పనులు వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్, 29 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

జిల్లాలో చేపట్టిన ప్రతిష్ఠాత్మక అభివృద్ధి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి, నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జే. చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల పథకం, కొనైమాకుల ఎత్తిపోతల పథకం, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్, ఇన్నర్ రింగ్ రోడ్, జాతీయ రహదారి--163జీ, రైల్వే ప్రాజెక్టులు, విమానాశ్రయానికి సంబంధించిన భూసేకరణ పనుల పురోగతిని శాఖల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ప్రాజెక్టుల వారీగా పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, భూ స్వాధీనం, అవార్డు ప్రక్రియ, భూ యజమానులకు పరిహారం చెల్లింపులు తదితర అంశాలపై అధికారులతో సవివరంగా చర్చించారు. ప్రభుత్వ ప్రాధాన్యత కలిగిన ఈ ప్రాజెక్టుల అమలులో ఎలాంటి జాప్యం చోటుచేసుకోకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, భూసేకరణకు సంబంధించిన అన్ని ప్రక్రియలను వేగవంతం చేసి నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రతి శాఖ పరస్పర సమన్వయంతో పనిచేసి భూసేకరణకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పెండింగ్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, డీఆర్వో విజయలక్ష్మి, వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సుమ, ఉమారాణి, ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్ రావు, జోనల్ మేనేజర్ స్వామి, విద్యుత్ శాఖ ఎస్ఈ ఆనందం, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దళిత క్రైస్తవులారా... చలో ఇందిరాపార్క్‌కు సిద్ధం కండి

**హైదరాబాద్, 29 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**




దళిత క్రైస్తవుల హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న "చలో ఇందిరాపార్క్" మహా నిరసన సభకు ఇంకా 10 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఈ ఉద్యమం విజయవంతం కావాలని ప్రతి ఒక్కరూ ప్రత్యేకంగా ప్రార్థించడంతో పాటు, పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి హాజరయ్యేందుకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు గద్దపాటి విజయరాజు పిలుపునిచ్చారు. దళిత క్రైస్తవుల్లో చైతన్యం పెరిగినప్పుడే ఎస్సీ హోదా సాధన సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. హక్కులను ఎవరూ వచ్చి సాధించి పెట్టరని, రాజ్యాంగబద్ధంగా, శాంతియుతంగా ఐక్యంగా పోరాడినప్పుడే న్యాయం సాధ్యమవుతుందని అన్నారు. పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ సారథ్యంలో, ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో దళిత క్రైస్తవ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

**కార్యక్రమ వివరాలు:**

- కార్యక్రమం: చలో ఇందిరాపార్క్ మహా నిరసన సభ
- తేదీ: సోమవారం, 10 ఆగస్టు 2026
- సమయం: ఉదయం 10:30 గంటలకు
- వేదిక: ధర్నా చౌక్, ఇందిరాపార్క్, లోయర్ ట్యాంక్ బండ్, హైదరాబాద్

"పోరాడు... పోరాడి హక్కులు సాధించు... ఐకమత్యమే మన బలం -- న్యాయమే మన లక్ష్యం" అనే నినాదంతో దళిత క్రైస్తవులందరూ ఈ మహా నిరసన సభకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని గద్దపాటి విజయరాజు విజ్ఞప్తి చేశారు.

## పారదర్శకంగా భూముల రీసర్వే.. రైతులు సహకరించాలి: అదనపు కలెక్టర్ ఎన్. రవి





**హన్మకొండ, 29 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

జిల్లాలోని 70 గ్రామాల్లో చేపడుతున్న భూముల రీసర్వే కార్యక్రమాన్ని పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహిస్తున్నట్లు హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి తెలిపారు. బుధవారం ధర్మసాగర్ మండలం ముప్పారం, వేలేరు మండలం షోడషపల్లి గ్రామాల్లో భూముల కొలతల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభల్లో ఆయన పాల్గొని రైతులు, స్థానిక ప్రజలకు రీసర్వే ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భూముల కొలతల శాఖ అధికారులు, సర్వేయర్లు భూముల రీసర్వే విధానం, సరిహద్దుల నిర్ధారణ, రికార్డుల సవరణ తదితర అంశాలపై రైతులకు వివరించారు. రీసర్వే ద్వారా భూములకు సంబంధించిన వివాదాలు తగ్గడంతో పాటు రికార్డులు మరింత కచ్చితత్వంతో నమోదవుతాయని తెలిపారు. గ్రామసభలో మాట్లాడిన అదనపు కలెక్టర్ ఎన్. రవి, భూముల రీసర్వేను ఎలాంటి వివాదాలకు తావులేకుండా పారదర్శకంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని తమ భూముల వివరాలను సరిచేసుకోవాలని సూచించారు. రీసర్వే సందర్భంగా సంబంధిత రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు సర్వేయర్లకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముప్పారం గ్రామ సర్పంచ్ గుంటిపల్లి రేణుక, ధర్మసాగర్ తహసీల్దార్ భావ్ సింగ్, పంచాయతీ కార్యదర్శి ఆకారపు సురేష్, షోడషపల్లి గ్రామ సర్పంచ్ రమాదేవి, వేలేరు తహసీల్దార్ కోమి, సర్వేయర్లు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, రైతులు, స్థానికులు పాల్గొన్నారు.

## కాకతీయ యూనివర్సిటీ వద్ద విద్యుత్ ప్రమాదం.. నాలుగు బర్రెల మృతి

**కేయూ, 29 జూలై 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**



కాకతీయ యూనివర్సిటీ లేడీస్ హాస్టల్ సమీపంలో బుధవారం విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఎల్‌టీఈ విద్యుత్ లైన్ వైరు తెగి మేత మేస్తున్న బర్రెలపై పడటంతో నాలుగు బర్రెలు మృతి చెందాయి. పోలీసుల వివరాల ప్రకారం, ప్రమాదంలో రెండు పెద్ద బర్రెలు, రెండు దూడలు అక్కడికక్కడే విద్యుదాఘాతానికి గురై మృతి చెందాయి. ఘటనపై సమాచారం అందుకున్న కాకతీయ యూనివర్సిటీ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతిచెందిన బర్రెలు ఎవరివో ఇప్పటివరకు గుర్తించలేదని పోలీసులు తెలిపారు. బర్రెల యజమానులు లేదా వాటి గురించి సమాచారం తెలిసిన వారు వెంటనే కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ఇన్స్పెక్టర్ రవి కుమార్ కోరారు. సమాచారం అందించాల్సిన ఫోన్ నంబర్లు: 8712584607, 8712685004. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేపట్టగా, విద్యుత్ శాఖ అధికారులు కూడా ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. స్థానికులు విద్యుత్ తీగల నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# పులుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత






**మంత్రి కొండా సురేఖ**

**అంతర్జాతీయ పులుల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మంత్రి**

**పులిని కాపాడటం అంటే ప్రకృతి, జీవవైవిధ్యాన్ని పరిరక్షించడమేనని వ్యాఖ్య**

**హైదరాబాద్, 29 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

పులుల సంరక్షణ పట్ల సమాజంలోని అన్ని వర్గాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. ఈ భూమి కేవలం మనుషులకే కాదు, సమస్త జీవరాశుల ఉమ్మడి నివాసమని గుర్తించి ప్రకృతి పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. అంతర్జాతీయ పులుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా దూలపల్లిలోని తెలంగాణ స్టేట్ ఫారెస్ట్ అకాడమీలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పులుల ఫోటో ప్రదర్శనను పరిశీలించడంతో పాటు, పులుల సంరక్షణపై రూపొందించిన లఘు చిత్రాన్ని వీక్షించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం జూలై 29న ప్రపంచ పులుల దినోత్సవాన్ని నిర్వహించడం ద్వారా పులుల సంరక్షణ ప్రాధాన్యతపై ప్రపంచవ్యాప్తంగా అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. 2010లో రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో ప్రారంభమైన ఈ కార్యక్రమం నేడు ప్రకృతి పరిరక్షణకు కీలక వేదికగా మారిందన్నారు. పులి అటవీ సంపదకు ప్రతీక అని, పులులను రక్షించడం అంటే అడవులు, పర్యావరణం, జీవవైవిధ్యం, భావితరాల భవిష్యత్తును కాపాడటమేనని మంత్రి పేర్కొన్నారు. వేట, అడవుల నరికివేత, అక్రమ రవాణా కారణంగా పులుల సంఖ్య తగ్గిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నాటి ప్రధాని ఇందిరా గాంధి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 1972లో వన్యప్రాణి సంరక్షణ చట్టాన్ని తీసుకురావడంతో పాటు, 1973లో "ప్రాజెక్ట్ టైగర్" ప్రారంభించి దేశవ్యాప్తంగా పులుల సంరక్షణకు బలమైన పునాది వేసిందని తెలిపారు. ప్రస్తుతం ప్రపంచంలోని పులుల్లో సుమారు 75 శాతం భారతదేశంలోనే ఉండగా, దేశంలో 58 టైగర్ రిజర్వులు విజయవంతంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. తెలంగాణలో అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వులు దేశంలోనే ప్రముఖ పులుల అభయారణ్యాలుగా గుర్తింపు పొందాయని మంత్రి తెలిపారు. అమ్రాబాద్‌లో నీటి వనరుల అభివృద్ధి, ఆవాసాల పరిరక్షణ, ఆధునిక రక్షణ చర్యల వల్ల పులుల సంఖ్య పెరిగిందన్నారు. కవ్వాల్ టైగర్ రిజర్వులో పులుల సంఖ్య పెంపు కోసం టైగర్ రీ-ఇంట్రడక్షన్ కార్యక్రమాన్ని చేపట్టి, మహారాష్ట్రలోని తడోబా టైగర్ రిజర్వుతో అనుసంధానం చేసి పులుల సహజ సంచారానికి అనుకూల పరిస్థితులు కల్పించినట్లు వివరించారు. అడవులను, వన్యప్రాణులను పరిరక్షించి భావితరాలకు పచ్చని తెలంగాణను అందించాలని మంత్రి పిలుపునిచ్చారు. పులుల సంరక్షణలో అటవీ శాఖతో పాటు ప్రతి పౌరుడు తన బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ అకాడమీలో శిక్షణ పొందుతున్న మహారాష్ట్ర, ఒడిశా, మధ్యప్రదేశ్, కేరళ రాష్ట్రాల అభ్యర్థులను ఉద్దేశించి అటవీ సంపద పరిరక్షణలో నిబద్ధత, నిజాయితీతో పనిచేయాలని మంత్రి సూచించారు. అటవీ సంపద, వన్యప్రాణుల సంరక్షణలో విశేష కృషి చేసిన అటవీ శాఖ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు, నగదు బహుమతులు అందజేశారు. అలాగే అంతర్జాతీయ పులుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అటవీదళాల ప్రధాన సంరక్షణాధికారి వినయ్ కుమార్, కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్ డా. దండా రాజిరెడ్డి, పీసీసీఎఫ్ (డెవలప్‌మెంట్) రత్నాకర్ జౌహరి, టీజీఎస్ఎఫ్ఏ డైరెక్టర్ ప్రియాంక వర్గీస్, సీసీఎఫ్ ఎన్. క్షితిజ్, టైగర్ సెల్ రీసెర్చ్ సైంటిస్ట్ అయాన్ సాధు, అమ్రాబాద్ ఫీల్డ్ డైరెక్టర్ ప్రసాద్, కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫీల్డ్ డైరెక్టర్ శాంతారాం తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల నివారణకు మందులు సిద్ధంగా ఉంచాలి: డీఎంహెచ్‌వో డాక్టర్ ఏ. అప్పయ్య





**హన్మకొండ, 29 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

సీజనల్ వ్యాధుల నివారణకు అవసరమైన ప్రాథమిక మందులు, రాపిడ్ టెస్ట్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండేలా ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్‌వో) డాక్టర్ ఏ. అప్పయ్య సూచించారు. బుధవారం ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పెంచికల్‌పేట, నీరుకుల, గూడెపాడు ఆరోగ్య ఉపకేంద్రాల్లో నిర్వహించిన టీకా సెషన్లను డీఎంహెచ్‌వో డాక్టర్ అప్పయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపకేంద్రాల్లో అందుబాటులో ఉన్న మందులు, డయాగ్నొస్టిక్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, వ్యాక్సిన్ల నిల్వలను పరిశీలించి సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జలుబు, జ్వరం, విరేచనాలు వంటి సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందులతో పాటు రాపిడ్ టెస్ట్ కిట్లు ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తల వద్ద ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని అన్నారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధుల నివారణకు చేతుల పరిశుభ్రత, పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూడడం, ప్రతి వారం డ్రై డే పాటించడం వంటి అంశాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. పంచాయతీ సిబ్బందితో సమన్వయంగా పనిచేసి పారిశుద్ధ్య చర్యలను మరింత పటిష్ఠం చేయాలని ఆదేశించారు. టీకాల కోసం వచ్చే తల్లులు, గర్భిణీ స్త్రీలకు మాతా-శిశు ఆరోగ్యం, పోషకాహారం, ప్రభుత్వ ఆరోగ్య సేవలు, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించి వాటిని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నీరుకుల, పెంచికల్‌పేట, గూడెపాడు గ్రామాల్లో నిర్వహించిన టీకా కార్యక్రమాల్లో డ్యూ లిస్ట్ ప్రకారం మొత్తం 12 మంది చిన్నారులకు అవసరమైన వివిధ టీకాలను విజయవంతంగా అందించినట్లు సంబంధిత ఏఎన్ఎంలు డీఎంహెచ్‌వోకు వివరించారు. టీకా కార్యక్రమాల నిర్వహణ తీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రజారోగ్య పరిరక్షణలో సిబ్బంది మరింత అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు.

## 72 గంటల్లో హత్య కేసు ఛేదించిన ఎ.జె. మిల్స్ కాలనీ పోలీసులు

### నలుగురు నిందితులు అరెస్ట్.. కత్తి, రెండు బైక్‌లు, మొబైల్ ఫోన్లు స్వాధీనం

**వరంగల్, 29 జూలై 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఎ.జె. మిల్స్ కాలనీ పోలీసులు కేవలం 72 గంటల్లోనే దారుణ హత్య కేసును ఛేదించి నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన ఫోల్డింగ్ కత్తి, నేరానికి వినియోగించిన రెండు ద్విచక్ర వాహనాలు, రక్తపు మరకలతో ఉన్న దుస్తులు, నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఎ.జె. మిల్స్ కాలనీ ఇన్‌స్పెక్టర్ కర్రె స్వామి తెలిపిన వివరాల ప్రకారం.. జూలై 25వ తేదీ సాయంత్రం 5.12 గంటల సమయంలో ఖిలా వరంగల్‌లోని బి.ఆర్.నగర్‌కు చెందిన మాధ అనిల్ (23)పై ఉర్సుగుట్టలోని అకుతోట ఫంక్షన్ హాల్ ఎదురుగా ఉన్న సీపీఎం కార్యాలయం సమీపంలో ప్రధాన నిందితుడు గిరబోయిన మహేందర్ అలియాస్ మహి తన సహచరులతో కలిసి పదునైన ఫోల్డింగ్ కత్తితో దాడి చేశాడు. అనంతరం గొంతు కోసి, ఛాతిపై తీవ్రంగా పొడవడంతో అనిల్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి సోదరుడు మాధ సాంబరాజు ఫిర్యాదు మేరకు ఎ.జె. మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెం. 505/2026 కింద భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) సెక్షన్ 103(1)తో పాటు 3(5) ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో 2023 వినాయక చవితి సందర్భంగా డీజే ఏర్పాటు విషయంలో అనిల్, మహేందర్ మధ్య జరిగిన వివాదమే ఈ హత్యకు దారితీసినట్లు తేలింది. అనంతరం 2023 డిసెంబర్ 31న జరిగిన ఘర్షణలో మహేందర్‌పై అనిల్, అతని సహచరులు దాడి చేయడంతో అప్పట్లో కేసు నమోదైంది. అప్పటి నుంచి కక్ష పెంచుకున్న మహేందర్, బీరన్న బోనాల సందర్భంగా అనిల్ స్వగ్రామానికి వచ్చిన విషయం తెలుసుకుని తన సహచరులతో కలిసి హత్యకు పథకం రచించినట్లు పోలీసులు వెల్లడించారు. జూలై 28న ఆర్టీఏ జంక్షన్ వద్ద పోలీసులు సాధారణ వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా సంచరిస్తున్న నలుగురు వ్యక్తులు కనిపించారు. పోలీసులు ఆపేందుకు ప్రయత్నించగా వారు పారిపోవడానికి యత్నించారు. వెంటనే వెంబడించి మధ్యాహ్నం 1 గంట ప్రాంతంలో అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అరెస్టయిన నిందితుల్లో గిరబోయిన మహేందర్ అలియాస్ మహి (28) టిప్పర్ డ్రైవర్, కంప రాజేష్ (35) స్క్రాప్ వ్యాపారి, భూక్య పూర్ణచందర్ అలియాస్ పున్ను (24) డెకరేషన్ వర్కర్, కొండపాక కమలేష్ (19) విద్యార్థి ఉన్నారు. ఈ సందర్భంగా ఎ.జె. మిల్స్ కాలనీ ఇన్‌స్పెక్టర్ కర్రె స్వామి మాట్లాడుతూ, వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో హింస, రౌడీయిజం, గ్యాంగ్ వైరం వంటి సంఘవ్యతిరేక కార్యకలాపాలపై జీరో టాలరెన్స్ విధానాన్ని కఠినంగా అమలు చేస్తున్నామని తెలిపారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిపై భారతీయ న్యాయ సంహితతో పాటు ఇతర సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, అలవాటు నేరస్థులపై రౌడీ షీట్లు, సస్పెక్ట్ షీట్లు నవీకరించడంతో పాటు అవసరమైతే పీడీ చట్టం కింద కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఎరువుల పరీక్షా కేంద్ర భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. సత్యశారద



**వరంగల్, 29 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

రాష్ట్రంలో రాజేంద్రనగర్ తర్వాత వరంగల్‌లో ఏర్పాటు చేసిన రెండో ఎరువుల పరీక్షా కేంద్రం (ఎఫ్‌సీఓ ల్యాబ్) నూతన భవనం ప్రారంభోత్సవానికి సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో పైడిపల్లి రైతు శిక్షణ కేంద్రం ఆవరణలో నిర్మించిన భవనాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రయోగశాల గదులు, విద్యుత్, తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్యం తదితర మౌలిక వసతులను కలెక్టర్ పరిశీలించి, నిర్మాణంలో ఉన్న లోపాలను వెంటనే సరిచేసి నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా అన్ని పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రారంభోత్సవానికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా భవనాన్ని అన్ని విధాలుగా సిద్ధం చేయాలని సూచించారు. ప్రస్తుతం ప్రైవేట్ భవనంలో కొనసాగుతున్న ఎరువుల పరీక్షా కేంద్రాన్ని త్వరలోనే ఈ నూతన భవనానికి తరలించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. అలాగే భవన నిర్మాణంలో ఉన్న అన్ని లోపాలను పూర్తిగా సరిదిద్దిన అనంతరం చేపట్టిన చర్యలపై సమగ్ర నివేదికను వెంటనే సమర్పించాలని పంచాయతీరాజ్ శాఖ డివిజనల్ ఇంజనీర్‌ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి, పంచాయతీరాజ్ శాఖ డివిజనల్ ఇంజనీర్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## భద్రకాళీ అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న దాస్యం వినయ్ భాస్కర్

**వరంగల్, 29 జూలై 2026(జై భీమ్ న్యూస్)**



ఓరుగల్లు ప్రజల ఇలవేల్పుగా పూజలందుకుంటున్న శ్రీ భద్రకాళీ అమ్మవారి ఆలయంలో జరుగుతున్న శాకంభరీ ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ బుధవారం సకుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి, దాస్యం వినయ్ భాస్కర్ దంపతులకు అమ్మవారి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. అనంతరం ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులకు మంచి పంటలు పండాలని ప్రార్థించారు. శాకంభరీ ఉత్సవాల సందర్భంగా ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొంటున్నారు.

## భద్రకాళి అమ్మవారి దర్శనానికి భక్తుల పోటెత్తింపు

**వరంగల్, 29 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

హనుమకొండలోని శ్రీ భద్రకాళి దేవస్థానంలో గత 15 రోజులుగా దీక్షాపూర్వకంగా నిర్వహించిన శాకంభరీ నవరాత్రి మహోత్సవాలు బుధవారం ఆషాఢ పౌర్ణమి సందర్భంగా ఘనంగా ముగిశాయి. చివరి రోజు అమ్మవారిని శాకంభరీ దేవిగా సుమారు 4 వేల కిలోల కూరగాయలు, పండ్లు, ఆకుకూరలతో సర్వాంగ సుందరంగా అలంకరించగా, వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 3 గంటలకు ప్రారంభమైన శాకంభరీ అలంకరణ కార్యక్రమం ఉదయం 9.30 గంటల వరకు కొనసాగింది. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి ఉదయం 10 గంటలకు భక్తులను దర్శనానికి అనుమతించారు. దీంతో ఆలయంలో భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణం "భద్రకాళి శరణం మమ", "శాకంభరీ శరణం మమ" అనే నామస్మరణతో మారుమోగింది. మంగళవారం సాయంత్రం నుంచే భక్తులు కూరగాయలు, పండ్లు తీసుకొచ్చి అర్చకుల సూచనల మేరకు దండలుగా తయారు చేసి అమ్మవారి అలంకరణకు సమర్పించారు. రాత్రి నుంచి ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తున్నప్పటికీ భక్తులు దర్శనానికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. శాస్త్రాల్లో శాకంభరీ దేవికి విశిష్ట స్థానం ఉందని, ఆమెను భక్తితో ఆరాధిస్తే అన్నపానాదులు, సుభిక్షం, ఆరోగ్యం కలుగుతాయని పురాణాలు పేర్కొంటున్నాయి. ఈ కారణంగానే ప్రతి ఏడాది శాకంభరీ అలంకరణకు విశేష ఆదరణ లభిస్తుందని ఆలయ అర్చకులు తెలిపారు. శాకంభరీ అలంకరణను హనుమకొండకు చెందిన డా. మండువ శేషగిరిరావు--రేణుక దంపతులు, హైదరాబాద్‌కు చెందిన ఈమని హరికృష్ణ--స్మిత దంపతులు సౌజన్యంగా నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి రామల సునీత ఆధ్వర్యంలో పోలీసు శాఖ, వివిధ ప్రభుత్వ శాఖలు, ఎన్‌సీసీ వాలంటీర్లు, సేవా సంస్థల సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. భద్రకాళ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రసాదం పంపిణీ చేయగా, మార్వాడీ మిత్ర మండలి ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం శాకంభరీ నవరాత్రి మహోత్సవాల పూర్ణాహుతి కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. శాకంభరీ నవరాత్రి మహోత్సవాల విజయవంతానికి సహకరించిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, పోలీసు శాఖ, ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, సేవా సంస్థలు, భక్తులందరికీ ఆలయ కార్యనిర్వహణాధికారి రామల సునీత ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# ఎస్ఐఆర్ డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయాలి






**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి**

**ములుగు, 29 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంలో ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణకు కొద్ది రోజులే మిగిలి ఉన్న నేపథ్యంలో ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. బీఎల్‌వోలు నమోదు చేసిన ప్రతి వివరాన్ని ఈఆర్‌వోలు, సూపర్‌వైజర్లు తప్పనిసరిగా పునః ధృవీకరించాలని, మరో రెండు రోజుల్లోగా అన్ని డేటా లోపాలను సరిదిద్దాలని సూచించారు. నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతి, ఓటర్ల వివరాల డిజిటలైజేషన్, డేటా నమోదు, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి ములుగు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణకు కేవలం నాలుగు నుంచి ఐదు రోజుల సమయం మాత్రమే మిగిలి ఉందని, ఓటర్ల నుంచి సేకరించిన అన్ని ఎన్యూమరేషన్ ఫారాలను వెంటనే డిజిటలైజ్ చేయాలని ఆదేశించారు. బీఎల్‌వోలు వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసే సమయంలో అనేక పొరపాట్లు జరిగినట్లు గుర్తించామని, వాటి కారణంగా అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగిపోతున్నాయనే ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో బీఎల్‌వోలు నమోదు చేసిన ప్రతి వివరాన్ని ఈఆర్‌వోలు, సూపర్‌వైజర్లు యాదృచ్ఛికంగా పరిశీలించి, అన్ని లోపాలను మరో రెండు రోజుల్లోగా సరిదిద్దాలని సూచించారు. అనంతరం కూడా తప్పిదాలు గుర్తిస్తే సంబంధిత బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణ ప్రాంతాల్లో డిజిటలైజేషన్ ప్రక్రియ ఇంకా పెండింగ్‌లో ఉందని, సూపర్‌వైజర్లు బీఎల్‌వోలతో సమన్వయం చేసుకొని పనులను వేగవంతం చేయాలని సూచించారు. ముఖ్యంగా రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల్లో డిజిటలైజేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల్లో వంద శాతం డిజిటలైజేషన్ పూర్తికాగా, 80 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 90 శాతానికి పైగా పనులు పూర్తయ్యాయని తెలిపారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియను కూడా సమాంతరంగా పూర్తి చేయాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ వల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రభావం ఉంటుందనే తప్పుడు ప్రచారం జరుగుతోందని, ఓటరు జాబితాకు సంక్షేమ పథకాలతో ఎలాంటి సంబంధం లేదని ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. తప్పుడు ప్రచారాన్ని వెంటనే ఖండించడంతో పాటు బీఎల్‌వోలతో తరచూ సమావేశాలు నిర్వహించి ఎస్ఐఆర్ పురోగతిని సమీక్షించాలని సూచించారు. అలాగే అన్ని రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించి కార్యక్రమం పురోగతిని వివరించాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్‌ల వారీగా ముసాయిదా ఓటరు జాబితాను బూత్ లెవల్ ఏజెంట్లకు అందజేసి, వారి సంతకాలను తప్పనిసరిగా తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ, ములుగు జిల్లాలో ఇప్పటివరకు 88 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేసినట్లు తెలిపారు. మరో రెండు రోజుల్లో వంద శాతం డిజిటలైజేషన్ పూర్తిచేస్తామని చెప్పారు. జిల్లాలో పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ ప్రక్రియ కూడా కొనసాగుతోందన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్, డిజిటలైజేషన్‌కు మిగిలిన గడువును దృష్టిలో ఉంచుకుని పనులను వేగవంతం చేయాలని, అదే సమయంలో తప్పులు లేకుండా ఈఆర్‌వోలు యాదృచ్ఛిక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ కృష్ణవేణి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ సలీం, డీటీ నితీష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## సంపాదనకు మరిగిన సామల్ల బంగారం దందా -2

**ప్రభుత్వ ఆధాయానికి భారీగా గండి**
**వరంగల్లో ప్రతి రోజు లక్షల్లో లావాదేవీలు**
**బుక్కచిట్టీలపైనే కొనుగోలుదారులకు లెక్కలు**
**కమీషన్ల మత్తులో అధికారులు**




**వరంగల్ : (జై భీమ్ న్యూస్)**

అంచనా వేయని వ్యాపారం ఏదైనా ఉందంటే అది పసిడి వ్యాపారమే. ఇటీవల కాలంలో అక్రమార్జనకు ఇది కేంద్ర బిందువుగా మారింది ఎక్కువ బంగారం జీరో దందా ద్వారా సాగిస్తున్నారు.పన్నులు చెల్లించకుండా ఎలాంటి బిల్లులు లేకుండా మూడు బంగారు ఆరు వెండి బిస్కెట్లు అన్న చందంగా తయారయింది.అక్రమ మార్గంలో నిత్యం కిలోల కొద్దీ బంగారం వెండి ఆభరణాలు వరంగల్ కు రవాణా చేస్తున్న కరీమాబాదుకు చెందిన సామల్ల రాజు శాతవాహన రైలులో లైసెన్స్ లేని జీరో బంగారం దందా చేస్తున్నాడు. హైదరాబాద్ నుంచి రైళ్లలో ఆభరణాల అక్రమ రవాణా ఎదుర్చగా సాగుతున్న పట్టించుకునే వారు కరువయ్యారు ప్రత్యేకంగా ఎవరైనా సమాచారం ఇస్తే తప్ప పోలీసులు స్పందించ పరిస్థితి లేకుండా పోయింది ఫలితంగా ప్రభుత్వ ఖజానాకు భారీగా గండిపడుతుంది జిల్లాలో బంగారు ఆభరణాలకు బాగా డిమాండ్ ఉంది. అధికారుల కళ్ళే బంగారం సప్లై అవుతున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అక్రమ వ్యాపారానికి అడ్డుకట్ట వేయాల్సిన నిఘా వ్యవస్థ నిద్ర పోతుండడంతో వరంగల్ జిల్లాలో జీరో దందా జోరుగా సాగుతోంది. పలువురు వ్యాపారులు లక్షల రూపాయల లావా దేవీలను సైతం తెల్ల కాగి తాలపై నిర్వహిస్తూ, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. విషయం తెలిసినా సంబంధిత శాఖ అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ విధానాన్ని అమలు చేస్తుంది.వినియోగదారుడు అడిగితే తప్ప ఇవ్వడం లేదని, అడగకుంటే తెల్ల కాగితంపై రాసిస్తున్నారని సమాచారం. ఎవరైనా ఇదేంటని అడిగితే ఎస్టిమేట్ బిల్లు అంటూ బుకాయిస్తున్నారు.

## ప్రపంచ పులుల దినోత్సవం సందర్భంగా సుజాత విద్యా నికేతన్ విద్యార్థుల ప్రతిభ




**హన్మకొండ, 29 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

ప్రపంచ పులుల దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా అటవీ శాఖ, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ (ఓడబ్ల్యూఎల్ఎస్) సంయుక్త ఆధ్వర్యంలో కాకతీయ జూలాజికల్ పార్క్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన, డ్రాయింగ్ పోటీల్లో హసన్‌పర్తి 66వ డివిజన్ కేంద్రంలోని సుజాత విద్యా నికేతన్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి పలు బహుమతులు సాధించారు. ప్రపంచ పులుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 26న జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొన్న సుజాత విద్యా నికేతన్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. సీనియర్స్ విభాగం డ్రాయింగ్ పోటీలో టి. శివమణి (9వ తరగతి) జిల్లా ప్రథమ బహుమతి, సీనియర్స్ విభాగం వ్యాసరచన పోటీలో ఎం. నిక్షిత (10వ తరగతి) జిల్లా ద్వితీయ బహుమతి, బి. అంకిత (10వ తరగతి) స్పెషల్ జ్యూరీ అవార్డును అందుకున్నారు. విజేతలకు హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి ముకుందా రెడ్డి, కాకతీయ జూలాజికల్ పార్క్ క్యూరేటర్ శ్రీమతి మయూరి, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ కార్యదర్శి శ్యామ్ సుందర్, పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ మాట్లాడుతూ, గత 34 ఏళ్లుగా తమ పాఠశాల పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన అనేక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తూ దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిందన్నారు. ఇద్దరు రాష్ట్రపతులు, ఆరుగురు కేంద్ర మంత్రులు, ఇద్దరు ముఖ్యమంత్రులు, పలువురు రాష్ట్ర మంత్రులు, వివిధ స్వచ్ఛంద సంస్థల నుంచి ఇప్పటివరకు సుమారు 60 వేల బహుమతులు అందుకోవడం తమ పాఠశాల ప్రత్యేకత అని పేర్కొన్నారు. ప్రస్తుత వాతావరణ అసమతౌల్యం, భూతాపం, ప్లాస్టిక్ కాలుష్యం, వరదలు, కరువు, అనావృష్టి, అతివృష్టి వంటి ప్రకృతి విపత్తులను ఎదుర్కోవాలంటే విద్యార్థి దశ నుంచే పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. చెట్ల పెంపకం, అడవుల సంరక్షణ, ప్లాస్టిక్ నిర్మూలన వంటి కార్యక్రమాలను భవిష్యత్తులోనూ విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మడికొండ బ్రదర్స్ కాంగ్రెస్ నాయకులు**
**అత్యవసరమైతేనే బయటకు రావాలి.. వరద ప్రవాహాలు, శిథిల భవనాలు, విద్యుత్ ప్రమాదాల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి**

**పరకాల, 29 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో పరకాల ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు పాటించాలని మడికొండ బ్రదర్స్ కాంగ్రెస్ నాయకులు విజ్ఞప్తి చేశారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణే ప్రస్తుతం అత్యంత ముఖ్యమని పేర్కొంటూ, వాతావరణ పరిస్థితులు పూర్తిగా సాధారణ స్థితికి చేరుకునే వరకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో వారు మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితులు మినహా ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావద్దని కోరారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కుటుంబ సభ్యులకు సూచించారు. పురాతన, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసించడం ప్రమాదకరమని పేర్కొన్నారు. అలాంటి ఇళ్లలో నివసిస్తున్న వారు వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, పాత గోడలు, బలహీనమైన భవనాలు, చెట్లు, హోర్డింగ్స్ సమీపంలో నిలబడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భారీ వర్షాల కారణంగా విద్యుత్ ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున విద్యుత్ స్తంభాలు, తెగిపోయిన విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్లకు దూరంగా ఉండాలని కోరారు. ఎక్కడైనా విద్యుత్ తీగలు తెగిపడి కనిపిస్తే వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. వాగులు, వంకలు, చెరువులు, కాలువలు, వరద ప్రవాహాల వద్దకు ఎట్టి పరిస్థితుల్లోనూ వెళ్లరాదని హెచ్చరించారు. వరద నీరు తక్కువగా కనిపించినా దాని లోతు, ప్రవాహ వేగం తెలియక ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంటుందని, అందువల్ల వరద నీటిని దాటేందుకు ఎలాంటి ప్రయత్నం చేయవద్దని సూచించారు. వర్షం కురుస్తున్న సమయంలో చెట్ల కింద ఆశ్రయం పొందరాదని, పిడుగులు పడే అవకాశాలు ఉన్నందున సురక్షిత ప్రదేశాల్లోనే ఉండాలని తెలిపారు. మత్స్యకారులు పరిస్థితులు పూర్తిగా సాధారణ స్థితికి వచ్చే వరకు వాగులు, చెరువుల్లో చేపల వేటకు వెళ్లవద్దని కోరారు. గ్రామాలు, కాలనీల్లో నీరు నిల్వ ఉంటే చిన్నపిల్లలను ఒంటరిగా బయటకు పంపరాదని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్థానిక అధికారులు, రెవెన్యూ, పోలీసు, అగ్నిమాపక శాఖల సహాయం తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ వాతావరణ శాఖ, ప్రభుత్వ అధికారులు జారీ చేస్తున్న సూచనలను తప్పనిసరిగా పాటించాలని, వదంతులను నమ్మకుండా అధికారిక సమాచారాన్నే విశ్వసించాలని మడికొండ బ్రదర్స్ కాంగ్రెస్ నాయకులు కోరారు. ప్రజలందరూ పరస్పరం సహకరించుకుంటూ అప్రమత్తంగా ఉంటే ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించవచ్చని వారు పేర్కొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి: కలెక్టర్ చాహత్ బాజ్ పాయి




**హన్మకొండ, 29 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు నాణ్యమైన, సకాలంలో వైద్య సేవలు అందేలా వైద్యాధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచడంతో పాటు మాతా-శిశు ఆరోగ్య సేవలను మరింత మెరుగుపర్చాలని ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉన్నత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆర్‌బీఎస్‌కే బృందాలు, సంబంధిత వైద్యాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో మాతా-శిశు ఆరోగ్య సేవలు, టీబీ ముక్త్ భారత్ కార్యక్రమం, సార్వత్రిక టీకాల కార్యక్రమం, అసంక్రమిత వ్యాధుల (ఎన్‌సీడీ) నియంత్రణ, సీజనల్ వ్యాధుల నివారణ తదితర అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఆరోగ్య కేంద్రాల వారీగా మాతా-శిశు సంరక్షణ, టీబీ నియంత్రణ, ఎన్‌సీడీ కార్యక్రమాల పురోగతిని పరిశీలించిన కలెక్టర్, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరగడానికి వైద్యాధికారులు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. గర్భిణులకు ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తల ద్వారా అవగాహన కల్పించి ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి నిర్ధారణ పరీక్షలను వేగవంతం చేయాలని సూచించారు. అసంక్రమిత వ్యాధులతో బాధపడుతున్న రోగులకు జీవనశైలి మార్పులు, ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని చెప్పారు. గురుకుల విద్యాలయాల్లో ఆర్‌బీఎస్‌కే బృందాల ద్వారా క్రమం తప్పకుండా వైద్య శిబిరాలు నిర్వహించాలని, అన్ని ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, వైద్యాధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ మరింత బలోపేతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, ట్రైనీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, అదనపు డీఎంహెచ్‌ఓ డాక్టర్ మదన్మోహన్ రావు, జిల్లా టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ ప్రదీప్ రెడ్డి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ శ్రీకృష్ణారావు, ఎన్‌సీడీ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ మురళి, డాక్టర్ జ్ఞానేశ్వర్, డెమో అశోక్ రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఆర్‌బీఎస్‌కే అధికారులు పాల్గొన్నారు.

# సింహాచలం గిరి ప్రదక్షిణలో సేవాస్ఫూర్తి చాటిన నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్

**40 నుంచి 50 వేల మంది భక్తులకు ఉచిత అన్నప్రసాదం.. మానవతా సేవకు నిదర్శనంగా నిలిచిన మహా అన్నదానం**

**విశాఖపట్నం, 29 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

ప్రపంచ ప్రసిద్ధి చెందిన శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి సింహాచలం గిరి ప్రదక్షిణ సందర్భంగా వేలాది మంది భక్తులకు ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత అన్నప్రసాద వితరణ కార్యక్రమం విశేష ఆదరణ పొందింది. నేషనల్ చైర్మన్ డాక్టర్ ఆర్. సాయి రమేష్ గౌడ్ నాయకత్వంలో చేపట్టిన ఈ మహత్తర సేవా కార్యక్రమంలో గిరి ప్రదక్షిణకు విచ్చేసిన సుమారు 40 వేల నుంచి 50 వేల మంది భక్తులకు పరిశుభ్రమైన, నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని ఉచితంగా అందజేశారు. ప్రతి ఏడాది లక్షలాది మంది భక్తులతో కిటకిటలాడే సింహాచలం గిరి ప్రదక్షిణలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆకలితో అలమటించే భక్తులకు సకాలంలో ఆహారం అందించాలనే సంకల్పంతో వందలాది మంది స్వచ్ఛంద సేవకులు సమన్వయంతో పనిచేస్తూ అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. పరిశుభ్రత, నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ తయారు చేసిన భోజనాన్ని క్రమబద్ధంగా పంపిణీ చేయడంతో భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. మహిళలు, వృద్ధులు, చిన్నారులు ఎలాంటి అసౌకర్యం ఎదుర్కోకుండా ప్రత్యేక భోజన పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. తాగునీరు, విశ్రాంతి వంటి ప్రాథమిక సౌకర్యాలను కూడా కల్పించి భక్తులకు సేవలందించారు. భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చినప్పటికీ స్వచ్ఛంద సేవకుల సమన్వయంతో కార్యక్రమం ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా సాగింది. ఈ సందర్భంగా నేషనల్ చైర్మన్ డాక్టర్ ఆర్. సాయి రమేష్ గౌడ్ మాట్లాడుతూ, "మానవ సేవే మాధవ సేవ" అనే మహోన్నత స్ఫూర్తితో తమ సంస్థ సమాజ సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తోందన్నారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతను కూడా సమర్థవంతంగా నిర్వర్తిస్తూ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భక్తులకు సేవ చేయడం తమకు ఎంతో ఆనందాన్ని, ఆధ్యాత్మిక తృప్తిని కలిగిస్తుందని తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్రంలోని ప్రధాన పుణ్యక్షేత్రాల్లో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపడతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియా జాయింట్ సెక్రటరీ కృష్ణమూర్తి, సౌత్ ఇండియా చైర్మన్ డాక్టర్ సరగడం సురేష్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చైర్మన్ ఉరుకుటి శ్రీనివాస్, అనకాపల్లి జిల్లా చైర్మన్ డాక్టర్ హేమంత్ చరపాకతో పాటు రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు, కమిషన్ సభ్యులు, స్వచ్ఛంద సేవకులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. అన్నప్రసాద సేవను పొందిన భక్తులు నిర్వాహకుల సేవాభావాన్ని అభినందించారు. గిరి ప్రదక్షిణ వంటి మహత్తర ఆధ్యాత్మిక వేడుకలో వేలాది మంది భక్తులకు ఉచితంగా భోజనం అందించడం గొప్ప సేవ అని కొనియాడారు. ప్రతి సంవత్సరం ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగించాలని కోరుతూ, సమాజ సేవ, మానవతా విలువలు, వినియోగదారుల హక్కుల పరిరక్షణ అనే లక్ష్యాలతో ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ నిర్వహిస్తున్న కార్యక్రమాలు ఇతర సేవా సంస్థలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు.



## ప్రాణాల విషయంలో రాజకీయాలకు అతీతంగా స్పందించిన కాంగ్రెస్ ప్రభుత్వం అభినందనీయం

**బొమ్మకంటి చంద్రమౌళి**
**పెద్ది సుదర్శన్ రెడ్డి త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష**

**పరకాల, 29 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**



నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితి విషమించడంతో ఆయనను అత్యవసరంగా ఆసుపత్రికి తరలించే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా స్పందించి మానవత్వాన్ని చాటిందని పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి అన్నారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వెంటనే స్పందించి, చికిత్సకు ఎలాంటి ఆటంకం కలగకుండా గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేయడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ప్రాణాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వం తీసుకున్న తక్షణ చర్యలు మానవత్వానికి నిదర్శనమని అన్నారు. అలాగే, పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రాణాలను కాపాడేందుకు నిరంతరం శ్రమించిన వైద్య బృందాన్ని ఆయన అభినందించారు. ముఖ్యంగా పలుమార్లు సీపీఆర్ చేసి గుండె స్పందనను పునరుద్ధరించేందుకు కృషి చేసిన డాక్టర్ మమతా రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. రాజకీయాలు వేరు, మానవత్వం వేరని, ప్రాణాపాయ పరిస్థితుల్లో పార్టీలు, రాజకీయాలకు అతీతంగా స్పందించడం ప్రజాస్వామ్య విలువలను ప్రతిబింబిస్తుందని బొమ్మకంటి చంద్రమౌళి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ప్రజా ప్రభుత్వం చూపిన మానవతా దృక్పథం అభినందనీయమని అన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి పూర్తిగా కోలుకుని త్వరలోనే ప్రజా జీవితంలోకి తిరిగి రావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు బొమ్మకంటి చంద్రమౌళి తెలిపారు.

## ప్రధానోపాధ్యాయులే పాఠశాల అభివృద్ధికి మూలస్తంభాలు: అదనపు కలెక్టర్ శేషాద్రి



**హన్మకొండ, 29 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో ప్రధానోపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని హనుమకొండ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శేషాద్రి అన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు (కేజీబీవీలు), మోడల్ స్కూళ్ల ప్రధానోపాధ్యాయుల కోసం నిర్వహిస్తున్న మూడు రోజుల వృత్త్యంతర శిక్షణా కార్యక్రమాన్ని బుధవారం భీమారం లోని స్కిల్ స్టార్క్ పాఠశాలలో ఆయన ప్రారంభించారు. ఆత్మకూరు, శాయంపేట, భీమదేవరపల్లి, హసన్‌పర్తి, కమలాపూర్, ఐనవోలు, ఖాజీపేట మండలాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు ఈ శిక్షణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శేషాద్రి మాట్లాడుతూ ప్రతి ప్రధానోపాధ్యాయుడు విద్యార్థుల సమగ్రాభివృద్ధినే లక్ష్యంగా పెట్టుకుని పనిచేయాలని సూచించారు. కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని బోధన--అభ్యసన ప్రక్రియలో సమర్థంగా వినియోగించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని అన్నారు. సమాజంలో వేగంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులు నిరంతరం తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో నాయకత్వ లక్షణాలు ప్రదర్శించాలని సూచించారు. పాఠశాలల్లో అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగిస్తూ ప్రతి విద్యార్థికి సురక్షితమైన, స్వేచ్ఛాయుతమైన, ఆహ్లాదకరమైన విద్యా వాతావరణాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా విద్యాధికారి ఎల్. గిరిరాజ్ గౌడ్ మాట్లాడుతూ ఈ శిక్షణ ప్రధానోపాధ్యాయుల నాయకత్వ సామర్థ్యాలను మరింత మెరుగుపరుస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధితో పాటు జిల్లా విద్యాశాఖను అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేలా అంకితభావంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కో ఆర్డినేటర్ సుమ, హసన్‌పర్తి మండల విద్యాధికారి ఎ. శ్రీనివాస్ (కోర్సు డైరెక్టర్), ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొల్లూరి వెంకన్నతో పాటు రిసోర్స్ పర్సన్లు చక్రవర్తుల మధు, వేణు ఆనంద్, బద్దం సుదర్శన్ రెడ్డి, వెంకటరమణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ శిక్షణలో పాఠశాల నాయకత్వం, విద్యా నాణ్యత, ఆధునిక బోధనా పద్ధతులు, కృత్రిమ మేధ వినియోగం తదితర అంశాలపై ప్రధానోపాధ్యాయులకు శిక్షణ అందించనున్నారు.

## కామారెడ్డి జిల్లాలో మహిళకు మోసం

కామారెడ్డి,జూలై29(జై భీమ్ న్యూస్): కామారెడ్డి జిల్లాలోని ఎస్‌బీఐ బ్యాంకులో ఓ మహిళను దొంగలు మోసం చేసి నగదు కాజేశారు. డబ్బులు లెక్కపెడతామని నమ్మించిన దుండగులు, మహిళ వద్ద ఉన్న నోట్ల కట్టలో నుంచి రూ.15 వేలను చాకచక్యంగా మాయం చేశారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పాల్వంచ మండలం వాడి గ్రామానికి చెందిన పూజ అనే మహిళ బ్యాంకు పనుల నిమిత్తం కామారెడ్డిలోని ఎస్‌బీఐ శాఖకు వెళ్లింది. బ్యాంకులో నగదు లెక్కపెడుతున్న సమయంలో కొందరు వ్యక్తులు ఆమెను గమనించారు. అనంతరం ఆమె వద్దకు వెళ్లి డబ్బులను సరిగ్గా లెక్కపెడతామని, నోట్లను పరిశీలిస్తామని నమ్మబలికారు. వారి మాటలను నమ్మిన పూజ తన వద్ద ఉన్న నగదును వారికి ఇచ్చింది. ఈ క్రమంలో దుండగులు ఏమాత్రం అనుమానం రాకుండా వ్యవహరించి, నోట్ల కట్టలో నుంచి రూ.15 వేల నగదును తీసేశారు. అనంతరం వారు అక్కడి నుంచి వెళ్లిపోయారు. కొంత సమయం తర్వాత నగదు తక్కువగా ఉన్నట్లు గుర్తించిన బాధితురాలు మోసపోయానని గ్రహించింది.

## కాజీపేట ట్రాఫిక్ పోలీసుల చొరవతో పోగొట్టుకున్న ఐఫోన్ బాధితుడికి అప్పగింత



**కాజీపేట, 29 జూలై 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**

కాజీపేట ట్రాఫిక్ పోలీసుల అప్రమత్తతతో పోగొట్టుకున్న ఆపిల్ (ఐఫోన్) మొబైల్ ఫోన్‌ను గుర్తించి యజమానికి అప్పగించారు. బుధవారం కాజీపేట జంక్షన్‌లో ట్రాఫిక్ ఎస్ఐ బి. మంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఓ ఆపిల్ మొబైల్ ఫోన్ కనిపించింది. అక్కడే విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ సారయ్య ఆ ఫోన్‌ను ఎస్ఐ మంగాకు అందజేశారు. అనంతరం పోలీసులు అవసరమైన ధృవీకరణ ప్రక్రియను పూర్తి చేసి, అసలు యజమానిని గుర్తించి మొబైల్ ఫోన్‌ను అప్పగించారు. తనకు ఎంతో విలువైన మొబైల్ ఫోన్ తిరిగి అందడంతో బాధితుడు ఆనందం వ్యక్తం చేస్తూ, నిజాయితీతో వ్యవహరించిన కాజీపేట ట్రాఫిక్ ఎస్ఐ బి. మంగా, హెడ్ కానిస్టేబుల్ సారయ్యతో పాటు పోలీసు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాజీపేట ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు సూచనలు చేస్తూ, మొబైల్ ఫోన్‌లు లేదా ఇతర విలువైన వస్తువులు పోయిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, అలా చేయడం వల్ల వాటిని త్వరగా గుర్తించి యజమానులకు అందజేయడం సులభమవుతుందని తెలిపారు.

## బంగాళాఖాతంలో మునిగిపోయిన వారు చేసే వ్యాఖ్యలు

**ఎల్‌నినోతో ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను మళ్లిస్తున్నాం**
**హైడ్రాపై కెటిఆర్ వ్యాఖ్యలకు మంత్రి తుమ్మల కౌంటర్**

**హైదరాబాద్,జూలై29(జై భీమ్ న్యూస్):**

హైడ్రాపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. బంగాళాఖాతంలో మునిగిపోయిన వాళ్లే హైడ్రాను బంగాళాఖాతంలో వేస్తామంటే అర్థం లేదంటూ సెటైర్ విసిరారు. వర్షాకాలం వచ్చినా ఇప్పటికీ 30 శాతం లోటు వర్ష పాతం నమోదైందని తెలిపారు. 150 ఏళ్ల నుంచి చూడని ప్రకృతి వైపరీత్యం వచ్చిందన్నారు. ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్‌లో కూడా తీవ్ర ఎల్‌నినో ప్రభావం ఉంటుందని చెప్పుకొచ్చారు. ప్రకృతి వైపరీత్యాన్ని గ్రామగ్రామాన ప్రజలకు తెలియజేస్తున్నామని తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో పని చేస్తున్నామన్నారు. రైతులు మెట్ట పంటలు వేస్తున్నారని మంత్రి తెలిపారు. ఆయిల్ పామ్ వైపు ఎక్కువగా రైతులు మొగ్గుచూపుతున్నారని, ఇది మంచి శుభపరిణామమని అన్నారు. గాంధీ భవన్‌ను దేవాలయంగా భావించి నమ్మకంతో ప్రజలు సమస్యలు చెప్పుకోవడానికి వస్తున్నారన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపిస్తున్నామని తెలిపారు. ఏ పార్టీ నిర్వహించని ముఖాముఖిని కాంగ్రెస్ నిర్వహిస్తోందన్నారు. కలెక్టర్లతో మాట్లాడి సమస్యలను పరిష్కారం చేస్తున్నామని చెప్పారు. సంబంధిత శాఖ అధికారులకు పంపిస్తూ రిపోర్ట్ అడుగుతున్నామన్నారు. ముఖాముఖి నిర్వహిస్తున్న పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలియజేశారు.

## సర్ ప్రక్రియలో చురుకుగా పాల్గొనండి

**కాంగ్రెస్ బిఎల్‌ఎలకు భట్టి ఆదేశం**

**న్యూఢిల్లీ,జూలై29(జై భీమ్ న్యూస్) :**

ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియను కాంగ్రెస్ బీఎల్‌ఏలు వేగవంతం చేయాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు చేరువ చేసేందుకు యాక్షన్ ఎ÷-లాన్ సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. ఎమ్మెల్సీ గ్రాడ్యుయేషన్ ఎలక్షన్‌పై జిల్లా ఇన్‌చార్జ్, జిల్లా పీసీసీలతో చర్చించి ముగ్గురు సభ్యులతో ప్యానల్ ఏర్పాటు చేసి నివేదిక అందించాల్సి ఉంటుందని తెలిపారు. పౌరులుగా హక్కు ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండాలని సూచించారు. బీఎల్‌ఏలు బాగా పనిచేస్తున్నారని అభినందించారు. ఏఐసీసీ కార్యాలయంలో తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం ఈరోజు జరిగిందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సర్‌పై రివ్యూ చేశామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. 36 వేల మంది బీఎల్‌ఏలను నియమించినట్లు చెప్పారు. 50-60 శాతం ఈ పక్రియ పూర్తయిందని వెల్లడించారు. రెండు, మూడు రోజుల్లో 100 శాతం పూర్తవుతుందని వివరించారు. అర్హతగల ఓటర్ల ఓటు హక్కు కాపాడటం తమ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఈసారి ÷ూఎఖీ పక్రియ దురుద్దేశంతో జరుగుతుందని చెప్పారు. ఓట్లను కాపాడే ఉద్దేశంతో ఈ సమావేశంలో చర్చించామని తెలిపారు. సంస్థాగత బలోపేతం, పార్టీ ప్రభుత్వ సమన్వయంపై మాట్లాడామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కాగా, ఢిల్లీ ఇందిరా భవన్‌లో తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , సీతక్క , సీడబ్ల్యూసీ సభ్యులు మంత్రి దామోదర్ రాజానర్సింహ, వంశీచంద్ పాల్గొన్నారు. ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. తెలంగాణలో ఎస్ఐఆర్ పక్రియ, పార్టీ - ప్రభుత్వం మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడంపై ప్రధానంగా చర్చించారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఏర్పాటు చేసిన కోఆర్డినేషన్ కమిటీ పనితీరు, ఇప్పటివరకు తీసుకున్న నిర్ణయాల అమలుపై సమీక్షించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పార్టీ కార్యక్రమాల సమన్వయం, ప్రజలకు చేరువ చేసే కార్యాచరణపై మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, సంస్థాగత బలోపేతం, రాజకీయ పరిస్థితులపై కూడా సమావేశంలో చర్చించినట్లు సమాచారం.

## భార్య, అత్తమామల వేధింపులు

**సెల్ఫీ వీడియో తీసుకొని వ్యక్తి ఆత్మహత్య**

హైదరాబాద్,జూలై29(జై భీమ్ న్యూస్): భార్య, అత్తమామల వేధింపులు భరించలేక ఓ వ్యక్తి సెల్ఫీ వీడియో తీసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన అంబర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. అంబర్‌పేట్ డివిజన్ ఉమర్ నగర్‌లో సుల్తాన్ (44) అనే వ్యక్తి పండ్ల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అతడికి భార్య అస్మా ఫరిన్, ముగ్గురు పిల్లలు ఉన్నారు. అతడి అత్త సబియా బేగం మామ షరీఫ్ నిజామాబాద్‌లో ఉంటారు. సుల్తాన్ పండ్ల వ్యాపారంలో వచ్చిన డబ్బులను తన కుమార్తె పేరు మీద పోస్ట్ ఆఫీస్‌లో వేయాలని, ప్రతినెల 5 నుంచి 6 వేల రూపాయలు తన భార్యకు ఇస్తున్నట్లు సెల్ఫీ వీడియోలో తెలిపాడు. కుమార్తె పేరు మీద డబ్బులు వేస్తున్నానని తన భార్య చెప్పడంతో ఆమెను నమ్మానని అన్నాడు. పోస్టాఫీస్‌కి వెళ్లి చూడగా కుమార్తె అకౌంట్లో కేవలం రూ. 6 వేలు మాత్రమే ఉన్నాయని సుల్తాన్ పేర్కొన్నాడు. అదే విధంగా నిజామాబాద్‌లో స్థలం కొనమని అత్తమామలకు రూ. 3 లక్షలు ఇవ్వగా వారు స్థలం కొనకుండా మోసం చేశారని అన్నాడు. పండ్ల వ్యాపారంలో 20 నుంచి 25 లక్షల రూపాయలు సంపాదించి.. తన భార్యకు ఇవ్వగా ఆమె డబ్బులు లేవని చెబుతోందని సుల్తాన్ వాపోయాడు. పైగా ఆమె అక్రమ సంబంధాలను కలిగి ఉందని సెల్ఫీ వీడియోలో తెలిపాడు. డబ్బులు అడిగితే ఫరిన్, ఆమె తల్లిదండ్రులు తనను మానసికంగా వేధిస్తున్నారని, వారి వేదన భరించలేక ఆత్మహత్యకు పాల్పడుతున్నానని వీడియోలో పేర్కొన్నాడు. తన డబ్బులను పిల్లల పేరు మీద ఉంచాలని సుల్తాన్ వీడియోలో వెల్లడించాడు.